నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Sunday 25-5-2024 Pages :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 45 Rs 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి


20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

# Justice is Required For Poor Cine Workers From Land Grabbers

# Relentless Struggle Of 'Netidhatri' On Chitrapuri



## 'Netidhatri' Stand In Support Of Chitrapuri



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888




## We will expose all illicit activities of those behind Anil



- Netidhatri continued its struggle against fraudulent activities in Chitrapuri
- Finally Anil's arrest caused happiness among workers
- They are expressing congratulations to Netidhatri
- Now workers are coming forward to express their opinions
- Netidhatri created awareness among workers
- We will open all fraudulent activities in Chitapuri: workers
- 'We will expose all details of corrupted people': workers
- 'We will make them stand before people for their mistakes': victims
- Till collecting what has been swallowed Netidhatri never takes a rest
- Now Anil's anarchy came to the limelight
- We wrote items till the government responded
- Every time we cautioned against those mistakes
- We always indicated not to cause injustice to workers
- Anil never showed interest in heeding the words...now in jail
- Netidhatri never stops here
- The real story began now itself
- We will expose all illicit activities of those behind Anil
- We never take rest till justice is caused to workers

# Justice is Required For Poor Cine Workers From Land Grabbers

# Relentless Struggle Of 'Netidhatri' On Chitrapuri






## 'Netidhatri' Stand In Support Of Chitrapuri




HYDERBAD,NETIDHATRI:

Those who are in film industry always try to tell ethics. Even in films finally they preach ethics but entire film story contain all the nonsense that can easily attract the audience. In real life most of those belong to film industry indulge in worthless things. Every system contains good and bad. Unfortunately in film industry the bad quantity is higher when compare to other systems. Everywhere we can observe the domination of glamour and the money that revolve around it. So film industry is nothing but a colourful filed, where present innocent people as well as hypocrites. Unfortunately where innocence is present there deceit also makes its presence. Contemptible people number is also considerably high in this industry. They always try to indulge in detriment activities. Every time they try to make believe others that the people in film industry are such a great that no other field contain such prestigious people. Saying like this the trickery people try deceit others with their words of mischief exaggerating the colourful field like a field of fortune. If such people are ordinary one than we can easily keep them aside when we get doubt on their words. Unfortunately those who acquired name and fame in the industry indulge in such practices. In general the people who hear their mesmerising words automatically fell in trap and finally face haplessness after losing huge amount of money. Such people make you to believe, that they are going to produce a film. When you fell in their trap, they always make you to spend money. Such a fraudulent people they are. In the same way since forty years such elders in cine field are continue to mischief the workers about allocating the plots. Those workers who rely on their words have still waiting for allotment of plots.

As like deceiving the workers since four decades now such 'elders' began to mischief new people by collecting lakhs of rupees from them. When there is no justice caused to workers since forty years, how they can allocate plots to new people? Those who are paying such amounts, why not understanding this simple logic is remain a real puzzle. In this background 'Netidhatri' entered and began to question the same and continue to write stories on the fraudulent activities taking place in 'Chitrapuri'. Responding to these stories Society Chairman tried to show himself as fair man. Then 'Netidhatri' published a story on real face of this Chariman, that exposed all unethical things happened along with proofs. With story published, it was proved that all the sayings of Vallabhanaeni Anil not real. Unfortunate thing is that still those fraudulent activities have been continuing and the practice of illegally allocating the plots to others those really meant for workers. Those who want plots in Chitrapuri, already paid lakhs of rupees to the society. Like that number of plots allocated to cine workers now sold out to those people who not belong to this Chitrapuri. Unfortunate thing is that, one single plot has been registered in the name of one or two people. Like that number of fraudulent activities took place in the society. With these deceitful acts the workers left on roads as real losers. Those cine elders who transformed to rich with such activities now have been enjoying grandeur life. At the same time their belittle attitude towards workers left intact. Such unethical people entered into Chitrapuri. After a long time, their sins turned as experiences in the form of results. Netidhatri brought out all such illegal activities of Vallabhaneni Anil and exposed his real face. At the same time it also published stories regarding what had happened in previous. Responding to these stories cine workers filed a case in the police station against Vallabhaneni Anil. Immediately police arrested him and put him behind the bars. Some other people are in escape, as per the information given by the police. This episode revealed that large number of people has been indulged in these illegal activities. From the beginning crores of rupees worth fraud has been taken place in Chitrapuri plots issue. Some workers have already been telling this fact but unable to prove them, they remain kept in silence.

The plots legally allocated to cine workers now have been sold out. The Chitrapuri plots only allocated to cine workers belong to 24 departments in film industry. Then how cine producers, directors and cine heroes got plots in this colony? Astonishing fact is that some plots were also allocated to police personnel! Even IT employees also have plots in this Chitrapuri colony. How all such people who nowhere related to cine industry got plots in this colony? In these circumstances cine workers met Netidhatri and gave all the details regarding how those fraudulent activities have been taking place in Chitrapuri colony.

Now there is some movement in the government with the serial stories published in Netidhatri. It also exposed that some leaders in previous government extended their support to these so called cine elders. It is learnt that some review also took place in the government regarding the stories published in Netidhatri regarding Chitrapuri. Immediately it issued orders to police to take any complaint regarding Chitrapuri colony frauds. In this background police took the complaint filed by cine workers and arrested Society President Anil. There are also some complaints against some other people but now they are not available. It is learnt that they are trying to escape from this trouble with the help of elders in the government. It is also learnt that such elders in the Government reluctant to respond in favour to such people. So they are searching other routs to make the political leaders in favour. Chief Minister Revanth Reddy is in strong opinion to put an end to these illegal activities. Now 250 such plots were sold out to cine elders! They built villas in the name of row houses. Government issued orders to dismantle such row houses but the officials are in back foot to do so! Now cine workers have been demanding to immediate dismantle of such row houses. If dismantle takes place, hundreds of cine workers can get plots. The amount that has been credited by workers in the society is still left intact but no house plots allocated to them. Unfortunately cine producers, directors, heroes got plots and build merry houses. This is nothing but usurp the rights of the workers. Now it requires the government shall act quickly to dismantle those row houses and expose the fact that whom such houses really has been allocated. Cases shall be filed against those who acted against workers. Netidhatri is demanding to allocate plots to workers who are genuine beneficiaries.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

ఆదివారం 26-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 48 రూ॥ 6.00






# అల్లుకున్న బంధానికి

# చిరు బీటలు!

## చిరు అలజడి...అల్లు తిరగబడి!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## రామ్ చరణ్ వదిలేసిన సినిమాతో అల్లు అర్జున్ హీరో అయ్యారా!

- పైన పటారం..లోన లొటారం!!
- రచ్చకెక్కి కక్కేసుకుంటున్నారు...
- స్నేహితుడికి ప్రచారం చేయడం అల్లు అర్జున్ తప్పా!
- స్నేహితులకు హ్యాండ్ ఇవ్వడం చిరుకు అలవాటేనా?
- పైకి ప్లాస్టిక్ నవ్వులు...లోలోన తవ్వుకుంటున్న గోతులు.
- నాగబాబు తొందరపాటు...అలవాటుగా నోటి దురుసు.
- యండమూరితో ఆనాడు కామెంట్లు..తర్వాత చివాట్లు!
- అల్లు అర్జున్ మనవాడు కాదంటూ నేడు విసుర్లు...
- అల్లు అర్జున్ కౌంటర్ ఎటాక్ కామెంట్లు.
- సినీ పరిశ్రమ అలర్ట్...
- నాగబాబు మనసులో అంత కోపముందా?
- స్నేహితుడికి ప్రచారం చేయడం అల్లు అర్జున్ తప్పా!
- స్నేహితులకు హ్యాండ్ ఇవ్వడం చిరుకు అలవాటేనా?
- దేవీ వరప్రసాద్‌ను చిరంజీవి ఎందుకు ఆదుకోలేదు?
- తన ఎదుగుదలలో కోదండరామి రెడ్డి పేరెందుకు చెప్పలేదు?
- సుధాకర్ చిరును హీరో చేస్తే...
- బ్రహ్మానందంను సుధాకర్‌కు పోటీ తెచ్చే..
- చిరు ఐశ్వర్యంలో... స్నేహితులు కష్టాలలో...

## చిరు స్నేహం... నిర్మాతలకు శాపం.

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మెగాస్టార్‌గా చిరంజీవి ఎదగడానికి స్వయంకృషి కారణమా? లేక అల్లు రామలింగయ్య కారణమా? ఇది సినీ లోకంలో గత ముప్పై దశాబ్దాలుగా వినిపిస్తున్న మాట. ఇప్పటికీ సాగుతున్న చర్చ. ఇదిలా వుంటే చిరంజీవి వల్ల అల్లు అర్జున్ హీరో అయ్యాడా? లేక అల్లు అరవింద్ వల్ల ఎదిగాడా? కాని తాజాగా నాగబాబు చేసిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు వింటే చిరంజీవి వల్లనే అల్లు అర్జున్‌కు క్రేజ్ ఏర్పడిందంటూ ఓ యూట్యూబ్ చానల్‌లో నాగబాబు చెప్పడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో చర్చకు దారి తీసింది. నిజంగా అల్లు అర్జున్‌కు టాలెంట్ లేకుండానే ఎదిగాడా? రామ్ చరణ్ చేయాల్సిన సినిమా ఛాన్సు అల్లు అర్జున్‌కు ఇవ్వడం వల్లనే ఆయన హీరోగా నిలదొక్కుకున్నాడా? ఆర్యా అనే సినిమా రామ్ చరణ్ చేయాల్సిన సినిమాను అల్లు అర్జున్‌కు త్యాగం చేశారా? నాగబాబు వ్యాఖ్యలు అల్లు కుటుంబంలో తాజాగా మరింత చిచ్చును రేపుతున్నాయని సినీ వర్గాలలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ మధ్య అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసిపినుంచి పోటీ చేశాడు. ఆయనకు గతంలోనే అల్లు అర్జున్ మాటిచ్చాడు. తాన ప్రచారం చేస్తానని చెప్పాడు. ఇప్పుడు ఆచరించాడు. ఆ వైసిపి. అభ్యర్థికి మద్దతుగా ప్రచారం సాగించాడు. ఇది అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోంది. కాని ఇదే విషయంలో నాగబాబు అక్కసు పీక్ స్థాయికి వెళ్లింది.

మిగాతా వార్త 12 లో

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

**20 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

ఆదివారం 25-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 48 రూ॥ 6.00


## చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-6






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# ఆ ఆరుగురి జాడ ఎక్కడ?




▸▸ చిత్రపురిని దోచుకున్న వారి ఆచూకీ దొరకడం లేదా?

▸▸ కార్మికులను కష్టాల పాలు చేసివారెక్కడ? ▸▸ ఎన్ని రోజులు తప్పించుకు తిరుగుతారు?

▸▸ ఏ పెద్దలు వారిని కాపాడుతున్నారు? ▸▸ ప్రభుత్వం సీరియస్‌గా వున్నా అండగా నిలుస్తున్నదెవరు?

▸▸ అనిల్ అరెస్టు తో అయిపోతుందా? ▸▸ మిగతా పెద్దలను తప్పిస్తారా?

▸▸ పోలీసుల చేతులు కట్టేస్తున్నారా? ▸▸ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు దిక్కరిస్తున్నారా?

▸▸ కార్మికులను న్యాయం జరిగేదాకా నేటిధాత్రి విశ్రమించదు.

▸▸ కార్మికులను మోసం చేసిన వారిని వదలిపెట్టదు. త్వరలో మీ నేటిధాత్రిలో



నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

ఆదివారం 25-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 48 రూ॥ 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




## సీఎం రేవంత్‌తో సీపీఐ, సీపీఎం, టీజేఎస్ నేతల భేటీ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సీఎం రేవంత్ రెడ్డితో శనివారం సీపీఐ, సీపీఎం, తెలంగాణ జనసమితి నేతలు హైదరాబాద్లో భేటీ అయ్యారు. ఈ భేటీకి ప్రొఫెసర్ కోదండరాం, ప్రొ. విశ్వేశ్వర్రావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి, ఎస్. వీరయ్య, ఎమ్మెల్సీ మహేష్కుమార్ గౌడ్, మల్లు రవి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బొంతు రామ్మోహన్ హాజరయ్యారు. నల్లగొండ- ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక, చివరి రోజు ప్రచార సరళిపై చర్చించారని సమాచారం.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

- ఒక్క సీటు కోసం బరిలో మొత్తం 52మంది
- 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్
- ఎన్నిక కోసం భారీగా ఏర్పాట్లు..మూతపడ్డ వైన్ షాపులు



8 లో



## పదేళ్లలో 1,60,086 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

- ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలోనే టాప్
- పూర్తిగా స్థానికులకే ఉద్యోగావకాశాలు
- ఉపాధి కల్పన రంగంలో ముందున్న తెలంగాణ
- మీడియా సమావేశంలో కెటిఆర్ వివరణ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేసీఆర్ హయాంలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ హయాంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగానికి
కూడా కొత్తగా నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడి ఒక దశాబ్ద కాలం అవుతోంది. ఉపాధి కల్పన రంగంలో తెలంగాణ అనేక విజయాలు సాధించింది. గత పదేండ్లలో ఇప్పటి దాకా కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా జరిగింది లేదు. ఈ దశాబ్ద కాలంలో జరిగిన ఉపాధి కల్పన గురించి తెలంగాణ యువతకు చెప్పాల్సిన

8 లో

## కన్వీనర్ కోటా సీట్లు 100 శాతం తెలంగాణ విద్యార్థులకే దక్కాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100% తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
జూన్ మూడో వారంలో అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. ఇందులో 15శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలంగాణ విద్యార్థులు నష్టపోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు. ఎంబీబీఎస్/పీజీ అడ్మిషన్ల ప్రక్రియ సమీపిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమైన విషయాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటం దురదృష్టకరం. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. ప్రభుత్వ తీరుతో తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15% సీట్లకు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసింది. దీనికోసం, %ఆ్రా% రీఆర్గనైజేషన్ ఆక్ట్ మరియు ఆర్టికల్ 371%఑% నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్/డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్ కు సవరణ చేస్తూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, 2014 జూన్ 2

8 లో



## ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు

- తరవాత ఇవిఎంలు ట్యాంపర్ అంటూ ఏడుస్తారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, విపక్షాలపై మోడీ విమర్శలు

**పట్నా, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని.. దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ.. ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్ఈడీ బల్బుల యుగంలోనూ

8 లో



## జూపల్లివి హత్యా రాజకీయాలు

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు హత్యా రాజకీయాలు చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.
అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజే జూపల్లి అనుచరులు, బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. గంట్రావ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుడు, ఆర్మీ జవాన్ మల్లేష్ యాదవ్‌ను కాంగ్రెస్ నేతలు హత్య చేశారు. పానగల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మీద డీజిల్ పోసి దాడి చేశారు. జొన్నలబొగుడ అనే గ్రామంలో సర్పంచ్ రవి నాయక్ ఇంటిపై దాడి చేశారు. సాతాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గుజ్జుల పరమేశ్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేశారు. పరమేశ్ సోదరుడికి కానిస్టేబుల్ ఉద్యోగం వస్తే ఆ ఉద్యోగం పోవాలని ఎఫ్ఐఆర్‌లో అతని పేరు నమోదు చేయించారు. చిన్న కార్పముల అనే గ్రామంలో దళిత యువకులపై కాంగ్రెస్

8 లో



8 లో

## పదేళ్లలో బీఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వలేదు

- ఇస్తే నిరుద్యోగులు ఎందుకు ప్రశ్నిస్తారు
- ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో ఈటెల విమర్శలు

## నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

- సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

**బెంగళూరు, నేటిధాత్రి :**
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఘటనపై మొత్తం 8 మందికి ఒకేసారి సీసీబీ

8 లో

## ఆరోవిడత ఎన్నికల పోలింగ్ ప్రారంభం



**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికలకు ఆరో విడత పోలింగ్ శనివారం ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో ఓ టర్లు మెల్లగా క్యూలకు చేరారు. దీంతో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తుతున్నారు. దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత

- 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు
- మొత్తం ని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్
- ఓటేసిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సహా పలవురు ప్రముఖులు

## జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

- వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో అకడమిక్ ముగింపు
- దసరా, సంక్రాంతి సెలవుల తేదీలు ప్రకటించిన విద్యాశాఖ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు విడుదల చేశారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది 23 ఏప్రిల్ వరకు కొనసాగ నున్నాయి. తెలంగాణలోని పాఠశాలలకు సంబంధించిన 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వంవిడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి.

8 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
26-05-2024 ఆదివారం

# విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన




**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:** వానాకాలం పంటల సాగులో విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని పొత్కపెల్లి %ూజూ ఎ%. కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం పూర్తయ్యే వరకు రసీదు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. రసీదులో విత్తన కంపెనీ పేరు, రకం, బ్యాచ్ నెంబర్ ,లాట్ నెంబర్, రేటు ఉండాలన్నారు. ప్యాకెట్ మీద తయారీ తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలన్నారు.

# బొల్లికుంట గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటా ప్రచారం



**బొల్లికుంట, నేటిధాత్రి:** మాజీ శాసనసభ్యులు శ్రీ చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు బొల్లికుంట ఎస్సీ కాలనీ లో 55 మంది ఓటర్స్ ఉన్నారు కావున వాళ్లకి కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓటు వేయాలని వివరించి చెప్పడం జరిగింది మరియు లేని వారికి మరియు ఎంప్లాయిస్ కి దూర ప్రాంత వారికి కాల్స్ చేసి ఓటు వేయాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా రాజేష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రచారంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పసునూరి ప్రవీణ్



(టోనీ) కేయు బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు పసునూరి నవీన్ పసునూరి రాజు ఇల్లందుల బిక్షపతి సదువాల క్రాంతి పసునూరి కళ్యాణ్ గజ్వేల్లి శివ కేశవ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# వెంకటేశ్వర వైన్స్ తో కాలనీవాసులకు ఇక్కట్లు




- వైన్స్ పక్కనే పాత భావి మందుబాబులకు ప్రాణాలకు ప్రమాదం
- జనవాసాలలో మందుబాబులు తాగుడు కార్యక్రమాలు
- తాగిన కాళీ సీసాలను పక్కనే ఉన్న దుకాణ సముదాయాలలో ముక్కలు చేయడం
- ఏ మాత్రం చర్యలు తీసుకొని వైన్స్ యజమాన్యం

**రామయంపేట (మెదక్), నేటిధాత్రి:** ..
రామయంపేటలోని వెంకటేశ్వర వైన్స్ ఉన్న స్థలం పక్క కాలనీ వాసులకు ఎన్నో కష్టాలపాలు చేస్తున్నాయని మనశ్శాంతి లేకుండా జరుగుతున్నదని కాలనీవాసులు ఆవేదన వెలబుస్తున్నారు . వెంకటేశ్వర వైన్స్ దాన్ని ఆనుకొని పర్మిట్ రూమ్ ఎలాంటి పహారి గోడ లేకుండా పరిధాల రేకులతో ఏర్పాటు చేయడం వల్ల మందుబాబుల మాటలు రనగొనదునులు తమకు నిద్ర లేకుండా చేస్తున్నాయని రాత్రి 11 గంటల వరకు కొనసాగడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వ ఉపాధ్యాయుడు పక్కనే ఉన్న ఇంటిలో నివసిస్తున్న భాస్కర్ తెలిపారు .అంతేకాకుండా పర్మిట్ రూములు ఆనుకొని పెద్ద పాత బావి తక్కువ ఎత్తులో ఉండడం మందుబాబులు ప్రమాదకరంగా మారిందని అన్నారు .ఇంతకుముందు కూడా ప్రాణాపాయాలు జరిగాయని ఆయన తెలిపారు. వెంకటేశ్వర వైన్ ఈ ప్రాంతంలో ఉండటానికి ఎలాంటి నియమ నిబంధనలు అనుకూలంగా లేవన్నారు ప్రజావాసాలకు దూరంగా పర్మిట్ రూములను బయటకు కనిపించకుండా ఏర్పాటు చేయవలసి ఉండగా ఇక్కడ మాత్రం పార్ధాలు రేకులు అడ్డంపెట్టి అనుమతులు ఇవ్వడం చేస్తున్నారు .జిల్లా ఎక్సైజ్ అధికారులకు దృష్టికి తీసుకుపోయిన ప్రజల కష్టాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉండడానికి ఎటువంటి ఆస్కారం లేదని నియమ నిబంధనలు లేవని ఎప్పటికైనా ప్రమాదకరమైన బావి పక్క కాలనివాసులకు ఇబ్బందులకు గురిచేస్తూ ఇక్కడ ఉండవలసిన అవసరం లేదని వెంటనే ఎక్సైజ్ కమిషనర్ ఇక్కడి నుంచి వైన్ తొలగించాలని వారి డిమాండ్ చేస్తున్నారు వైన్స్ యాజమాన్యం నిరంకుశ వైఖరి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**కూకట్పల్లి, ధాత్రి:** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో పలు పార్కులను కాంగ్రెస్ నాయకులు పరిశీ లించారు. కూకట్పల్లి నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నా యకులు బృందం శనివారం పార్కులు సందర్శించి పరిశీలించారు. పార్కుల మెయింటెనెన్స్, పార్కుల్లో ఉన్న సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం పేరుతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అవసరా లు లేనప్పటికీ ఖాళీ స్థలాలను కమిషన్ల కోసం పార్కులను నిర్మించారని అన్నా రు. నిర్మించిన పార్కుల నిర్వహణ జిహె చ్ఎంసి ఆధ్వర్యంలో జరగాలని అయితే ఇక్కడ మా త్రం బి ఆర్ ఎస్ నాయకులు పార్కులో తిష్ట వేసి సొంత జాగరుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. అంతేగాక కేపీహెచ్బీ ఎలసి ఫ్లాట్స్ ప్రాంతంలో గల పార్కుల్లో రాత్రి వేళల్లో అసాంఘిక కార్య క్రమాలు జరుగుతున్నా యని వీటిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి అంటే ప్రజాధనంతో నిర్మించి పట్టించు కోకుండా ఉండడం కాదని, గత ప్రభుత్వం హయంలో పా ర్కో డెవల ప్మెంట్ కోసం అని కోట్ల రూపాయలు నిధులు వేచించి టెండర్లు పిలిచి కమిషన్ల కోసం పండు చేపట్టి నిర్వహణ బాధ్యత మరిచిపోయారని వెంటనే జిహెచ్ఎంసి అధికారులు పార్కు లను పరిశీలించి ప్రజా అవసరాలకు వినియోగంలోకి తీసుకురావాలని కోరా రు. ఈ విషయమై తాము జిహెచ్ఎంసి అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,114 కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రాజు,మహిళా అధ్యక్షురాలు పొన్నం రజితగౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి,ఫణీంద్ర కుమార్,మేకల మేకలు,నాగమల్లేశ్వరరావు,బాబ్జి,నితీష్ కుమార్ గౌడ్,కిరణ్,సా యితేజగౌడ్,అ రవింద.

# విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులకు అవగాహన కార్యక్రమం



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని ఖాజిపల్లి, నరసింగాపూర్ గ్రామాలలో శనివారం రోజున రైతులు విత్తనాలు కొనుగోలు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏఈఓ బి. అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విత్తనల సంచులు లూజుగా ఉన్నవి కొనరాదని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి .అరుణ్ కుమార్ గౌడ్, బిటిఎం విశ్వనాథ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నాయిని శ్రీనివాస్ రాజీనామా

**కాటారం, నేటిధాత్రి:** కాటారం లో గృహ నిర్మాణాలకు ఇసుక కొరత ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్యా ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు నాయిని శ్రీనివాస్ తెలిపారు. శనివారం ట్రాక్టర్ అసోషియేషన్ లో ట్రాక్టర్ ఓనర్ల తో సమావేశం నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ విలాసాగర్ మానేరువా గు, లోకల్ వాగుల నుండి ఇసుక సరఫరా చేయడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యం లో గ్రామ ప్రజలకు ఇసుక సరఫరా చేయలేక పోయాను. కావునా ప్రజల ఇబ్బందులే నా సమస్యగా భావించి



ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు నాయిని శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం గ్రామములో నెలకొన్న ఇసుక కొరతకు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు

# రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల వేడి



- సోమవారం నాటి ఎన్నిక కోసం పోటాపోటీ ప్రచారం
- మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఉప ఎన్నిక

**వరంగల్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో ఎన్నికల వేడి ఇంకా తగ్గలేదు. సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికతో ఈ తంతు ముగియనుంది. ఆరు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పది రోజుల క్రితం లోక్సభ ఎన్నికలు జరిగాయి. అయినా తెలంగాణలో ఎన్నికల హడావుడి ఇంకా పోలేదు. సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నది. ఇక్కడ పట్టు సాధించి అన్ని వర్గాల్లో తమకే ఆదరణ ఉందని చెప్పుకునేందుకు అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ప్రచారం ప్రచారం శనివారం సాయంత్రంతో ముగియనుంది. దీంతో సోమవారం జరిగే పోలింగ్లో ఎవరి పక్షాన పట్టభద్రులు నిలుస్తారనే ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. తెలంగాణలో నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఉపఎన్నికల సోమవారం జరగనుంది. అన్ని పార్టీలు పట్టభద్రులను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీగా ఉన్నాయి. ఆయా పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కూడా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు హోరాహోరీగా తలపడుతున్నారు. అందుకే పేరుకే ఎమ్మెల్సీ ఉపఎన్నిక అయినా అసెంబ్లీ ఎన్నికల స్థాయిలో ప్రచారం, ప్రలోభాలు సాగుతున్నట్టు చర్చ నడుస్తోంది. ఈ స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్న బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి పోటీ చేశారు. విజయం సాధించారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో ఇక్కడ ఉపఎన్నిక వచ్చింది. ఇప్పుడు ఈ స్థానంలో కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జల ప్రేమేందర్రెడ్డి, బీఆర్ఎస్ తరఫున ఏనుగల రాకేష్రెడ్డి బరిలో ఉన్నారు. రాజేశ్వర్రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన తమ స్థానాన్ని దక్కించుకునందుకు బీఆర్ఎస్ శాయశక్తుల పోరాడుతోంది. దీన్ని కైవశం చేసుకొని పట్టభద్రుల్లో కూడా తమకే పట్టు ఉందని నిరూపించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ సీటు దక్కించుకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెక్ పెట్టవచ్చనే ఆలోచన బీజేపీ ఉంది. ఈ మూడు పార్టీల వ్యూహాలతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక చాలా హీట్ పుట్టిస్తోంది. మూడు పార్టీలు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం కూడా అదే స్థాయిలో చేస్తున్నాయి. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడగడంతో పాటు ఆత్మీయ సమ్మేళనాలు, ఇతర పేర్లతో విద్యావంతులకు చేరువ అయ్యేందుకు శ్రమించారు. ÷ఖన్మార్ మల్లన తరఫున సీఎం రేవంత్ రెడ్డి, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృత ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున కేటీఆర్, హరీష్రావు సుడిగాలి పర్యటనలు చేసి తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి తరఫున రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డీకే అరుణ, ఈటల రాజేందర్ సహా కీలకమైన నేతలంతా ప్రచారం చేశారు. మోదీ పాలన, బీజేపీ విధానాలు మెచ్చి చదువుకున్న వ్యక్తిని చట్టసభలకు పంపించాలని బీజేపీ నేతలు ప్రచారం చేశారు. ఇలా మూడు పార్టీల హోరాహోరీ ప్రచారంతో జరిగే ఒక్క ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కూడా రాజకీయంగా కాక రేపుతోంది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
26-05-2024 ఆదివారం



# అవతరణ వేడుకలకు ఏర్పాట్లు

## దశాబ్ది ఉత్సవాలకు ఆదేశాలు

**నిర్మల్, నేటిధాత్రి :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల కారణంగా ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని, అందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జూన్ 2వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలు, ఆదేశాలకు అనుగుణంగా జూన్ 2న జిల్లా, డివిజన్, మండలం, పంచాయ తీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. కార్యాలయంలో విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా అంత రాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అవార్డుల లిస్టునుసమర్పించాలని తెలిపారు.

# పరకాలలో కళ్ళు మూసుకున్న టౌన్ ప్లానింగ్






- ▶▶నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు..
- ▶▶అక్రమ కట్టడాల పట్ల టౌన్ ప్లానింగ్ మతలాబ్ ఏమిటి..?
- ▶▶పేదోళ్లకు ఒక న్యాయం.. ఉన్నోళ్ళకు ఒక న్యాయమా..?
- ▶▶నగరం నడిబొడ్డున అక్రమ కట్టడం కనడదుట లేదా..?

**వరంగల్ జిల్లా ఉమ్మడి (ప్రతినిధి), నేటిధాత్రి :** పరకాల పట్టణంలో టౌన్ ప్లానింగ్ కళ్ళు మూసుకున్నది. నగరం నడిబొడ్డున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. నిత్యం అక్రమ కట్టదాల పక్కనుండే ప్రయాణం చేసే మున్సిపల్ అధికారులు ఆ భవన నిర్మాణం ఎందుకు వారికి అగపడటం లేదని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో లేను చిన్న గుడిసె వేసుకుంటేనే పీకేసే మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎందుకు వారికి పట్టింపు లేదనే ఆరోపణలు పట్టణ ప్రజల నుండి వినిపిస్తున్నాయి. భారీ ఎత్తున నిర్మించే జి ప్లస్ ఫోర్ భవనం పట్ల అలాగే భవనానికి పార్కింగ్ రోడ్డు సెట్ బ్యాక్ లేకుండా ఉండడం పట్ల మున్సిపల్ అధికారుల మతలాబు ఏమిటి అని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు.ఐతే ఆ భవనానికి జీ ప్లస్ టూ కోసం మాత్రమే పర్మిషన్ ఉన్నట్లు సమాచారం. ఒక నగల వ్యాపారి నిర్మించే ఈ భవనం పట్ల అధికార పార్టీ బలం ఉన్నదా లేక మామూళ్ల మత్తా అనే ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. కాగా ఈ అక్రమ కట్టడం పట్ల భారతీయ జనతా పార్టీ పట్టణ పురపాలక పక్షం ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న అధికారుల పనితీరు పట్ల పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రధాన ప్రదేశం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఒక బహుళ భవనాన్ని నిర్మాణం చేస్తుంటే సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్ళు లేని కబోదులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరకాల పట్టణం నడిబొడ్డులో కూరగాయల మార్కెట్ రోడ్డులో ఒక నగల వ్యాపారి పరకాల మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా గ్రౌండ్ ఫ్లోర్ సెల్లార్ ఏర్పాటుచేసి జి ప్లస్ ఫోర్ ఐదు అంతస్తుల భారీ భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ అధికారులకు కనబడటం లేదా అని ప్రశ్నిస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ భవనానికి జీ ప్లస్ టూ పర్మిషన్ మున్సిపాలిటీ నుండి పొందినట్లు సమాచారం.

పట్టణంలో పేదోళ్ళు చిన్నపాటి నిర్మాణం చేపడితేనే గద్దళ్ళ వాలే మున్సిపాలిటీ సిబ్బంది ఇక్కడ ఇంత పెద్ద భారీ భవనం అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తుంటే కళ్ళు మూసుకున్నారా అని పట్టణ ప్రజలు,మేదావులు,ప్రజా సంఘాలు,పలు పార్టీల నాయకులు భావిస్తున్నారు. భవన నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి స్థాయికి చేరుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఇలాటివి మరిన్ని పుట్టుకచ్చే అవకాశాలు లేకపోలేవు అని చర్చించుకుంటున్నారు. ఈ భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం పట్ల కారణం పురపాలక సంఘం అధికారులు మామూళ్ల మత్తులోకి వెళ్ళారా లేక అధికార పార్టీ ఒత్తిడులకు తలొగ్గారా అనే అనుమానాలు కోకొల్లలుగా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి భారతీయ జనతా పార్టీ పురపాలక పక్షం ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే పట్టణంలో భాజపా కొన్ని ఇతర పార్టీలను కలుపుకుని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయనే సాంకేతలు వెలువడుతున్నాయి.

పరకాల పురపాలక సంఘం పరిధిలో జి ప్లస్ టు నిర్మాణాలకు మాత్రమే పర్మిషన్ ఉన్నపట్టికి జి ప్లస్ ఫోర్ నిర్మాణం మరియు ప్రమాదకరంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్న కూడా అధికారులకు ఇంత నిర్లక్ష్యమా అని భాజపా నాయకులు ఆరోపిస్తున్నారు.

### జీ ప్లస్ టు మాత్రమే పర్మిషన్ ఉన్నది..
### మున్సిపల్ కమిషనర్ నరసింహ...

ఐదు అంతస్థుల భవనం నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టడం పట్ల పరకాల టౌన్ ప్లానింగ్ అధికారి రాజును వివరణ కోరగా ఎంతకూ స్పందించలేదు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ నరసింహను వివరణ కోరగా ఆ భవనానికి జీ ప్లస్ టు మాత్రమే పర్మిషన్ ఉన్నది. ఇప్పటికే నిర్మాణం చేస్తున్న యజమానికి నోటీసులు ఇచ్చినం. మరో వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

# తీన్మార్ మల్లన్న గెలుపుకోసం ముమ్మర ప్రచారం



**పరకాల, నేటిధాత్రి :** కాంగ్రెస్ పార్టీ బలపరచిన వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ,పర కాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం శనివారం రోజున హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని 13వ వార్డు 57వ భూత్ లో వాకర్స్ మరియు పట్టణంలోని పట్టభద్రులను కలిసి,బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ రెండవ వరుసలోని తీన్మార్ మల్లన్న ఎదురుగా ఉన్న బాక్స్ లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొచ్చు శ్రీధర్,బొచ్చు మహేష్,బొచ్చు సారయ్య, బొచ్చు జేపి,బొచ్చు మహేందర్ బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం



**నడికూడ, నేటిధాత్రి:** పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి సీరియల్ నెంబర్ 3లో మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నడికూడ మండల కేంద్రంలో నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో పట్టభద్రులని కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు,నడికూడ పట్టభద్రుల గ్రామ ఇంచార్జిలు సంఘని వేణు,రావుల కిషన్, గొడిశాల రంజిత్ కుమార్, మొర్రి సారయ్య,రమేష్ వంశీ,ప్రశాంత్ మరి యు బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి,నడిక ూడ మండలం క్లస్టర్ ఇంచార్జిలు దురిశెట్టి వెంకటేష్,సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ,దోమ పవన్, బిఆర్ఎస్ నాయకులు రమేష్ శ్రీనివాస్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని

# భారీమెజారిటీతో గెలిపించండి

## కౌన్సిలర్, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్



**పరకాల, నేటిధాత్రి :** వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల మున్సిపల్ 21 వార్డు కౌన్సిలర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ పిలుపు నిచ్చారు. శనివారం పరకాల పట్టణం లోని పలు వార్డులలో ఉదయం ప్రచారం నిర్వహించారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి చిన్నతనంలోనే జాతీయ వాదానికి ఆకర్షితుడై ఏబివిపిలో చేరి విద్యార్థి ఉద్యమాలు సామాజిక కార్యక్ర మంలో చురుకుగా పాల్గొన్నారు. బిజెపిలో చేరి తెలంగాణ ఉద్యమంలోనే ముందు వరుసలో నిలిచి తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వ వైఫల్యాలను,విధానాల లోపాలను ఎత్తి చూపుతూ ప్రజల గొంతుకగా నిలబడ్డారు పట్టభద్రుల,నిరుద్యోగుల, ఉద్యోగుల,ఉపాధ్యాయుల, విద్యావంతులు సమస్యల పై ప్రశ్నించే వ్యక్తిని శాసన మండలికి పంపించాలని కోరుతున్నాను. బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీకి మద్దతు తెలుపాలని కోరారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పక్కన 1అంకె వేసి భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మరాఠి నర్సింగరావు,వేణు శెట్టి రాజేష్, పున్నం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ పాఠశాలను, మహిళా సంఘం

# కుట్టు మిషన్ సందర్శించిన జిల్లా కలెక్టర్




**శాయంపేట, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ప్రభుత్వ పాఠశాలను సందర్శిం చారు పాఠశాలల సంబంధిత మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు ప్రభుత్వ పాఠశాలలో ఎంపియుపిఎస్ కొత్తకట్టు సింగారం, జెడ్ పి ఎస్ ఎస్ మాందారి పేట జెడ్ పి ఎస్ ఎస్ బాయ్స్ స్కూల్ శాయం పేట, టీఎస్ డబ్ల్యూ ఈ ఐ డియు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన అదనపు గదులు నిర్మాణము కావాల్సిన వన్నీ తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్ఎంలు ఎంపీడీవో మండల అధికారులు ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.



### మహిళ స్వశక్తి కుట్టు కేంద్రంను సందర్శించిన కలెక్టర్..

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సురేఖ మండల సమైక్య సంఘం శాయంపేట ఆధ్వర్యంలో మహిళా యూనిఫామ్స్ స్వశక్తి కుట్టు కేంద్రం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ పనులను పరిశీలించగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే లోపుగా యూనిఫార్మ్స్ కుట్టుటపూర్తి చేయాలని మహిళలకు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మహిళా స్వశక్తి కుట్టుకేంద్ర సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- ➤రైతులు అధైర్య పడొద్దు ➤చివరి గింజ వరకు కొంటాం
- ➤హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**శాయంపేట, నేటిధాత్రి:** ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలి కొనుగోలు పూర్తయ్యే వరకు ప్రతి సెంటర్ పనిచేస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నా రు. మండలంలో ప్రగసింగారం వసం తపూర్ కొప్పుల సహకార సంఘాలు మహిళ సంఘాలు ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా అంతా 88% పూర్త యిందని, శాయంపేట మండల కేంద్రంలో మాత్రమే ఉంది దాదాపుగా 15% ఉంటుందని తెలపడం జరిగిం ది. వర్ష ప్రభావం వల్ల రైతులు కాపాడేం దుకు అందుబాటులో ప్రతి రైతుకు పరదాల సౌకర్యం చేస్తాము అని సెంటర్లో ఉన్న వారికి మొత్తం టార్పల్లిన్ ఇవ్వాలని ఆదేశించింది. జిల్లా మొత్తం 160 సెంటర్లో కొనుగోలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు ఐకెపి సెంటర్ల ద్వారా 88% పూర్తి చేశామని తెలపడం జరిగింది. మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు కలెక్టర్ వెంట ఎమ్మార్వో ఎంపీడీవో వ్యవసాయ మండల అధికారి, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

- ➤రైతులు లైసెన్సు ఉన్న షాప్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- ➤మండల వ్యవసాయ అధికారి ఆర్ పరమేశ్వర్.



**నల్లబెల్లి, నేటిధాత్రి:** అనుమతులేని కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఆర్ పరమేశ్వర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో విత్తనాల వ్యాపారస్తులతో సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పలు విత్తనాల విక్ర య కోసం వచ్చిన సందర్భంలో ప్రతి డీలరు నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయించాలని మార్కెట్లో డిమాండ్ ఉన్న విత్తనాలు అధిక రేట్లకు అమ్మిన ట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని అలాగే తప్పనిసరిగా ప్రతి షాపు నందు విత్తనాల వివరాలను స్టాక్ బోర్డులో నమోదు చేయాలి రైతు కొన్న ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి లేనియెడల సదరు డీలర్ పై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో ఏ ఈ ఓ లు శ్రీకాంత్, సాధన, భాస్కర్, మహేందర్, భారతి, డీలర్లు బిక్షపతి, రవీందర్ గౌడ్, శివరాత్రి శ్రీనివాస్ గుప్తా, గోనె రాంబాబు, ఎస్.కె మైనద్దీన్, పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు తప్ప

# ఒక్క హామీ నెరవేర్చలే

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**వరంగల్, నేటిధాత్రి :** అరచేతికి తేనె పూసి మోచేత్తో సీఎం రేవంత్‌రెడ్డి నాకమంటున్నాడు. 420 మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఉచిత బస్సు తప్పా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో ఒక్క జాబు క్యాలెండర్ లేదన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు. మూడు వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో నాలుగు లక్షల మందికి పైగా పట్టభద్రులు ఉన్నారు. పట్టభద్రులే నాలుగు కోట్ల ప్రజలకు గొంతుక కావాలన్నారు. మూడు జిల్లాలు చైతన్యానికి ప్రతీక అని ప్రశంసించారు. రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజారాజ్యం పేరుతో పైసల రాజ్యాన్ని నిర్మించుకున్న రేవంత్ రెడ్డికేసీర్ సంక్షేమ పథకాలకు కోత పెట్టారని విమర్శించారు. తీన్మార్ మల్లన్నవి బ్లాక్‌మెయిల్ రాజకీయాలన్నారు. రేవంత్ రెడ్డి దురహంకారాన్ని గద్దెదించినందుకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలన్నారు. కాకతీయ కళాతోరణం చార్మినార్ తీసేస్తా అన్న రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. రాకేష్ రెడ్డిని గెలిపిస్తేనే జాబ్ క్యాలెండర్ వస్తుంది. నిరుద్యోగ భృతి వస్తుంది. రైతులకు రైతుబంధు రైతు భరోసా వస్తుంది. 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు స్కూటీలు వస్తాయన్నారు.

# నకిలీ క్లినిక్‌లపై దాడులు


## పలువురు వైద్యులపై కేసులు

**హైదరాబాద్, నేటిధాత్రి :** ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ వైద్య మండలి హెచ్చరించింది. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్ పరిధిలో పలు క్లినిక్‌లపై అధికారులు

దాడులు నిర్వహించి నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేశారు. అనుమతుల లేకుండా నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లను సీజ్ చేశారు. ఐడీపీఎల్, చింతల్, షాపూర్ నగర్‌లో అధికారులు దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి పేషెంట్లకు వైద్యం చేస్తున్న క్లినిక్‌లను గుర్తించి సీజ్ చేశారు. అదే క్లినిక్‌లలో డయాగ్నొస్టిక్ సెంటర్లు, మెడికల్ షాపులు ఏర్పాటు చేసి అందినకాడికి దోచుకుంటున్నట్లు పేర్కొన్నారు. సోదాల్లో 50మందికి పైగా నకిలీ డాక్టర్లు పట్టుపడడంతో అధికారులు ఖంగుతిన్నారు. యాంటీబయాటిక్స్ మందులను సైతం పేషెంట్లకు నకిలీ డాక్టర్లు అందిస్తున్నట్లు గుర్తించారు. పట్టుపడిన డాక్టర్లపై కేసులు నమోదు చేసినట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడి ప్రజల ప్రాణలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భూదాన్ భూములను కాపాడండి


## స్థానిక తాసిల్దార్ కి గ్రామస్తులు వినతి.



**మరిపెడ, నేటిదాత్రి.:** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూర్ గ్రామం లో వున్నా భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించాలని శనివారం చిన్నగూడూర్ గ్రామస్తులు స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. చిన్నగూడూర్ గ్రామం లోని 170 సర్వే నెంబర్ లో గల సుమారు నాలుగెకరాల పది గుంట ల భూదాన్ భూమి పేదల కోసం భూదాన్ వారికి విరాళం ఇవ్వగా ప్రస్తుతం కొందరు దాన్ని ఆక్రమించి కోర్టుకు సైతం తప్పుడు కాగితాలు సమ ర్పించి పట్టా చేసుకోవాలని చూస్తు న్నారని ఆరోపిస్తూ స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. చిన్నగూ దూర్ గ్రామం లో వున్నా భూధన్ భూములను వెలికి తీసి పేదలకు పంచాలి అని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,జాగటి సూరయ్య, మెతుకు రాజేశ్వర్ రెడ్డి, వీరస్వామి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కన్వీనర్ కోటా సీట్లు 100 శాతం

# తెలంగాణ విద్యార్థులకే దక్కాలి



తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు 520 మెడికల్ సీట్లు అదనంగా లభించాయి. అయితే ప్రస్తుతం జూన్2 తో విభజన చట్టానికి కాలం చెల్లుతుందటంతో పాత మెడికల్ కాలేజీలోని 100% కన్వీనర్ కోటా సీట్లను కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేర్చించింది నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది. ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే, స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి. కన్వీనర్ కోటాలోని 100% సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని డాక్టర్ కావాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలు మెరుగుపరచాలి.

## ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు

**పట్నా, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని.. దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ.. ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్‌ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో తిరుగుతూ.. రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోందని లాలూ గుర్తును పోలుస్తూ ఎద్దేవా చేశారు. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి.. కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్‌సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందినవారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారని విమర్శించారు.

## నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

**బెంగళూరు, నేటిధాత్రి :**
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఘటనపై మొత్తం 8 మందికి ఒకేసారి సీసీబీ పోలీసులు నోటీసులు జారీచేయడం జరిగింది. ఇందులో టాలీవుడ్ నటి హేమ కూడా ఉన్నారు. రక్త నమూనాలలో డ్రగ్స్ తీసుకున్నారని తేలిన వారికి సీసీబీ నోటీసులు జారీచేసింది. సోమవారం ఉదయం 10 గంటలకు బెంగళూరు పోలీసుల ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో సీసీబీ స్పష్టంగా పేర్కొన్నది. కాగా.. రేవ్ పార్టీలో పట్టుబడిన 101 మంది బ్లడ్ శాంపిల్స్ పరీక్షలు చేయగా.. 86 మందికి రక్త నమూనాలలో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. ఇందులో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. పార్టీలో ఉన్న 30 మందిలో 27 మంది మహిళలు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడం గమనార్హం. డ్రగ్స్ తీసుకున్న వారందరికీ సీసీబీ పోలీసులు నోటీసులు పంపుతున్నారు. పాజిటివ్ వచ్చిన వారందరికీ విడతల వారీగా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. తొలి విడతలో 8 మందికి బెంగళూరు సీసీబీ నోటీసులు జారీ చేసింది.

రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. పాజిటివ్ వచ్చిన వారిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అబ్బే.. తాను రేవ్ పార్టీలోకి పోలేదని హైదరాబాద్ ఫామ్‌హౌస్‌లోని ఓ వీడియో.. ఆ మరుసటి రోజు పచ్చడి చేస్తున్నట్లు మరో వీడియో రిలీజ్ చేసింది హేమ. హేమ ఫొటోను బెంగళూరు పోలీసులు రిలీజ్ చేయడం సీన్ మొత్తం రివర్సయ్యింది. కృష్ణవేణి పేరుతో నటి హేమ పార్టీకి హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది. అయితే.. హేమను బాధితురాలిగా పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## జూపల్లివి హత్యా రాజకీయాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు హత్యా రాజకీయాలు చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజే జూపల్లి అనుచరులు, బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. గంట్రావ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుడు, ఆర్మీ జవాన్ మల్లేష్ యాదవ్‌ను కాంగ్రెస్ నేతలు హత్య చేశారు. పానగల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మీద డీజిల్ పోసి దాడి చేశారు. జొన్నలబొగుడ అనే గ్రామంలో సర్పంచ్ రవి నాయక్ ఇంటిపై దాడి చేశారు. సాతాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గుజ్జుల పరమేశ్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేశారు. పరమేశ్ సోదరుడికి కానిస్టేబుల్ ఉద్యోగం వస్తే ఆ ఉద్యోగం పోవాలని ఎఫ్ఐఆర్‌లో అతని పేరు నమోదు చేయించారు. చిన్న కార్పముల అనే గ్రామంలో దళిత యువకులపై కాంగ్రెస్ వాళ్లు దాడి చేశారు. జగదీష్ రెడ్డి అనే బీఆర్ఎస్ కార్యకర్త తన భార్యతో పొలంలో ఉండగా కాంగ్రెస్ కార్యకర్తలు, జూపల్లి అనుచరులు దాడి చేశారని ఆర్ఎస్పీ గుర్తు చేశారు.

కుడికిళ్ల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త మూర్తిని ఘోరంగా కొట్టారు.. దీని మీద ఇంతవరకు పోలీస్ యాక్షన్ లేదు. కుడికిళ్ల గ్రామంలో లక్ష్మణ్ రావు అనే వ్యక్తి మీద దొంగ కేసులు పెట్టి 15 రోజులు జైల్లో పెట్టారు. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నేత రామచంద్ర యాదవ్ పొలంలోకి కాంగ్రెస్ వాళ్లు వెళ్లి కొట్టి తిరిగి రామచంద్ర యాదవ్‌పైనే తప్పుడు కేసులు పెట్టారు. బుల్డోజర్ సంస్కృతి తెలంగాణకు తెచ్చిన గొప్ప మంత్రి జూపల్లి కృష్ణారావు.. కొల్లాపూర్ పట్టణంలో ఆయనకు ఓటు వేయలేదని ఒక పాస్టర్ ఇల్లును కూలగొట్టిన నీచమైన సంస్కృతి జూపల్లి కృష్ణారావుది. సింగోటంలో బీఆర్ఎస్ నేత భరత్‌ను ఎస్ఐ నాలుగు రోజులు జైల్లో పెట్టి ఘోరంగా కొట్టాడు. చింతలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులపై 9 కేసులు పెట్టారు. పోలీసులు జూపల్లి చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.



## పదేళ్లలో 1,60,086

# ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేసీఆర్ హయాంలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ హయాంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగానికి
కూడా కొత్తగా నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడి ఒక దశాబ్ద కాలం అవుతోంది. ఉపాధి కల్పన రంగంలో తెలంగాణ అనేక విజయాలు సాధించింది. గత పదేండ్లలో ఇప్పటి దాకా కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా జరిగింది లేదు. ఈ దశాబ్ద కాలంలో జరిగిన ఉపాధి కల్పన గురించి తెలంగాణ యువతకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. నీళ్లు, నిధులు నియమకాలు ప్రతిపాదికన తెలంగాణ ఉద్యమం జరిగింది. కేసీఆర్ నాయకత్వంలో సాధించిన ప్రగతి, ఉపాధి కల్పన రంగంలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యధేచ్ఛగా తెలంగాణకు రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో తీవ్రమైన వివక్ష, అన్యాయం జరిగింది. దాన్ని నిరసిస్తూ ఎన్నో సందర్భాల్లో కేసీఆర్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడాన్ని నిరసిస్తూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్రపతి ఉత్తర్వులను యధేచ్ఛగా, ఇష్టానుసారంగా నాటి ప్రభుత్వాలు తుంగలో తొక్కాయి. ఉత్తర్వులను ఉల్లంఘించాయి. జోనల్ సిస్టమ్‌లో ఉన్న ఓపెన్ కోటాను నాన్ లోకల్ కోటాగా అన్వయిస్తూ.. సమైక్య పాలకులు తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం చేశారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నాను. అటెండర్ నుంచి గ్రూప్ 1 ఆఫీసర్ దాకా 95 శాతం ఉద్యోగాలు స్థానిక పిల్లలకే ఇచ్చే రాష్ట్రం తెలంగాణ తప్ప మరొకటి ఉన్నదా..? ఒకవేళ ఉంటే తెలంగాణ యువతకు చెప్పాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నా. ఈ రెండు పార్టీలే 75 ఏండ్లు అధికారంలో ఉన్నాయి. 28రాష్ట్రాల్లో ఆయా పార్టీల ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రపతి, ప్రధానిని కలిసి కొత్త జోనల్ వ్యవస్థను తెచ్చాం. అటెండర్ నుంచి గ్రూప్-1 ఆఫీసర్ దాకా తెలంగాణ యువతకే ఉద్యోగాలు దక్కేలా 95 శాతం రిజర్వేషన్లు కల్పించాం. ఈ రిజర్వేషన్లు భారతదేశంలో ఎక్కడా లేవు. ఈ విషయాన్ని తెలంగాణ యువత, వారి తల్లిదండ్రులు గమనించాలి. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైంది. నిరుద్యోగుల బాధ, నియామకాల్లో వివక్ష చూసిన తర్వాత 95 శాతం రిజర్వేషన్లు కేసీఆర్ కల్పించారని కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి 2023 డిసెంబర్ దాకా తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. మా కంటే ముందు పదేండ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ హయాంలో 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లో మొత్తం కలిపి ఏపీపీఎస్సీ ద్వారా, ఇతర సంస్థల ద్వారా 24,086 ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే భర్తీ అయ్యాయి. అందులో తెలంగాణలో వాటా 42 శాతం అనుకుంటే.. తెలంగాణలోని పది జిల్లాలకు దక్కింది 10,080 ఉద్యోగాలు మాత్రమే అని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ హయాంలో 2 లక్షల 32 వేల 308 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. అందులో 2 లక్షల 2 వేల 735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం. టీఎస్‌పీఎస్సీ ద్వారా 60,918 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తే, 54,015 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. 35,250 ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. మరో 18,765 ఉద్యోగాల భర్తీకి పక్రియ కొనసాగుతోంది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 50,425 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తే, 48,247 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. 47,068 ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. 1179 ఉద్యోగాల భర్తీ పక్రియ కొనసాగుతోంది.గురుకుల రిక్రూట్‌మెంట్ ద్వారా 17,631 ఉద్యోగాలకు అనుమతిస్తే, 12,904 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ కాగా, 3,694 ఉద్యోగాలను భర్తీ చేశాం. 9,210 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి.

డీఎస్సీ ద్వారా 34,100 ఉద్యోగాలకు అనుమతి ఇస్తే, 28,534 ఉద్యోగాలకు నోటిఫికేసన్లు ఇచ్చాం. 22,892 భర్తీ చేశాం. మరో 5,642 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 14,283 ఉద్యోగాలకు అనుమతి ఇస్తే, 9684 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం. భర్తీ చేసింది 2047 ఉద్యోగాలు. మిగతా 7637 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి. యూనివర్సిటీల కామన్ బోర్డు ద్వారా భర్తీ చేయాల్సిన 105 ఉద్యోగాలకు నాటి గవర్నర్ మోకాలడ్డారు. ఇక ఇతర సంస్థలు అన్ని కలుపుకుంటే 54,846 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తే, 49,351 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం. 49,132 ఉద్యోగాలు భర్తీ చేశాం. మిగిలిన 219 భర్తీ దశలో ఉన్నాయి. మొత్తంగా కేసీఆర్ హయాంలో 2,32,308 పోస్టులకు అనుమతి ఇచ్చారు. 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేశారు. మిగిలిన 42,652 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయని కేటీఆర్ తెలిపారు.



## పదేళ్లలో బీఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వలేదు

**ఖమ్మం, నేటిధాత్రి :**
పదేళ్లలో భారాస ఉద్యోగాలు కల్పించలేకపోయిందని భాజపా నేత ఈటల రాజేందర్ విమర్శించారు. అలా కల్పించివుంటే ఇవాళ నిరుద్యోగులు ఎందుకు ప్రశ్నిస్తారని అన్నారు. ఉద్యోగాలు కల్పించక పోగా ..ఇచ్చామని చెప్పడం మరింత దారుణమని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయని భారాస ఇప్పుడెలా చేస్తుందని ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు పక్కదారి పట్టాయన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్లు, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మాత్రమే అమలవుతోందని చెప్పారు. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. పట్టభద్రులను చిన్నచూపు చూసిన పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీజేపీ తరఫున ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసింది. 27వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. మొత్తం 4,61,806 మంది పట్టభద్ర ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 287007 మంది, మహిళలు 174794 మంది కాగా ఇతరులు ఐదుగురు ఉన్నారు. మూడు పార్టీలు ఈ స్థానంలో పాగా వేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. వరంగల్-నల్లగొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను గెలవడం కాంగ్రెస్‌కు ఎంత అవశ్యకమో.. బీఆర్ఎస్‌కు కూడా అంతే అవసరం. అసలు ఈ ఎన్నిక పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో వచ్చింది కాబట్టి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు గట్టిగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీజేపీ తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ఏకంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలనే నినాదాన్ని రెండు పార్టీలు అందుకున్నాయి. కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడిగా నిరుద్యోగులకు సుపరిచితుడైన పాలకూరి అశోక్ కుమార్, ఇటీవలే కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ కు గురైన బక్క జడ్సన్ ప్రచారం చేశారు. మొత్తానికి ఎవరి వ్యూహాలు వాళ్లకున్నాయి. పెద్దల సభలో పై చేయి సాధించాలని మూడు పార్టీలు పంతం మీదున్నాయి. మరి పట్టభద్రుల తీర్పు ఎటు అన్నది చర్చగా మారింది. ఇకపోతే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా 48 గంటలపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. పోలింగ్ జరగనున్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో బంద్ కానున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మే 27 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ మూసివేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగని ప్రాంతంలో మాత్రం మద్యం దుకాణాలు తీసి ఉంటాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.కాగా మే 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మరోవైపు జూన్ 4వ తేదీన కూడా తెలంగాణలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మే 27వ తేదీ మంగళవారం రోజున జరిగే పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4గంటల వరకు కొనసాగనుంది. పోలింగ్ రోజు ఉదయం6 నుండి సాయంత్రం 8 వరకు144 సెక్షన్ అమలు ఉంటుంది. ఇక మూడు జిల్లాల్లో మొత్తం 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు ఎన్నికల అధికారులు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలల్లో మొత్తం 4 లక్షల 61 వేల 806 గ్రాడ్యుయేట్లు ఓటు వేయనున్నారు. అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఇక, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షా 23వేల 985 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు.

## ఆరోవిడత ఎన్నికల పోలింగ్ ప్రారంభం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికలకు ఆరో విడత పోలింగ్ శనివారం ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో ఓ టర్లు మెల్లగా క్యూలకు చేరారు. దీంతో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తుతున్నారు. దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ చేపట్టారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్ర 5 గంటల వరకు కొనసాగనుంది. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. ఉదయం పోలింగ్ ప్రారంభానికి ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరారు. సామాన్య ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు సైతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించు కున్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చాలని ఆమె పిలుపునిచ్చారు.దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన భార్య సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు. తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, బిజెపి లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తన భార్య సుదేశ్ ధన్‌ఖర్‌తో కలిసి ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా ఓటువేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ, ప్రియాంక పిల్లలు రైహాన్ రాజీవ్ వాద్రా, మిరయా వాద్రా, ఢిల్లీ మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ ఢిల్లీలో ఓటు వేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. గవర్నర్ రాధాకృష్ణన్ క్యూలైన్‌లో వచ్చి ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ తాను ఓటు వేసి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకున్నాను. ప్రతి పౌరుడు కూడా విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు, దేశానికి ప్రజాస్వామ్య కర్తవ్యం కూడా అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. జార్ఖండ్‌లోని 4 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆరో విడతలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆరో విడతలో ఉదయం 9 గం. వరకు 10.82 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ ముగిసిపోగా ఇప్పుడు ఆరో విడత పోలింగ్ జరుగుతోంది. జూన్ 1న జరిగే చివరి విడతతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పక్రియ ముగియనుంది. జూన్ 4న ఒకేసారి ఓట్లను లెక్కించి ఫలితాలు విడుదల చేయనున్నారు. ఆరో విడత పోలింగ్ జరగనున్న రాష్ట్రాలజాబితాలో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలు ఉన్నాయి. బీహార్‌లో 8, హరియాణాలో 10, జమ్ముకశ్మీర్లో 1, జార్ఖండ్‌లో 4, ఢిల్లీలో 7, ఒడిశాలో 6, యూపీలో 14, బెంగాల్లో 8 స్థానాల్లో పోలింగ్ జరగనుంది. జమ్ముకశ్మీర్లోని అనంతనాగ్‌లో మూడో విడతలోనే పోలింగ్ జరగాల్సి ఉండగా వాయిదా పడింది. ఆరో విడతలో ఆ లోక్‌సభ స్థానానికి పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఆరో విడతలో వివిధ పార్టీల నుంచి కీలక అభ్యర్థులు బరిలో దిగుతున్నారు. ఢిల్లీలో 7 లోక్‌సభ స్థానాలకు ఆరో విడత ఎన్నికల్లోనే పోలింగ్ జరగనుంది. లిక్కర్ స్కామ్ కేసు, స్వాతి మాలివాల్‌పై దాడి లాంటి పరిణామాలు అక్కడి రాజకీయాలను వేడెక్కించాయి. దాంతో ఆరో విడత లోక్‌సభ ఎన్నికలపై ఎప్పుడూ లేనంతగా ఉత్కంఠ నెలకొంది.

న్యూఢిల్లీ నుంచి కేంద్ర మాజీ మంత్రి, దివంగత సుష్మా స్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్ బీజేపీ తరఫున బరిలోకి దిగుతున్నారు. ఆమె ఆప్ అభ్యర్థి సోమ్‌నాథ్ భారతితో తలపడనున్నారు. ఈశాన్య ఢిల్లీలో ఈసారి టఫ్ ఫైట్ కనిపించేలా ఉంది. కాంగ్రెస్ తరఫున కన్హయ్య కుమార్ బరిలోకి దిగగా, బీజేపీ తరఫున సిట్టింగ్ ఎంపీ మనోజ్ తివారీ పోటీ చేస్తున్నారు. యూపీలోని సుల్తాన్‌పూర్‌లో బీజేపీ తరఫున మేనకాగాంధీ బరిలోకి దిగారు. సమాజ్‌వాది పార్టీ నుంచి రామ్ బువల్ నిషద్ బరిలో ఉన్నారు. ఇక యూపీలోనే మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ సోదరుడు ధర్మేంద్ర యాదవ్ ఆజాంగఢ్ నుంచి బరిలోకి దిగారు. 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచే బరిలోకి దిగిన అఖిలేష్ యాదవ్ విజయం సాధించారు. ఈ సారి కూడా తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడన్న నమ్మకంతో ఉన్నారు. ఒడిశాలోని పూరి నియోజకవర్గంలో బీజేపీ తరఫున సంబిత్ పాత్ర పోటీ చేస్తున్నారు. ఇక్కడ బీజేడీ తరఫున అరుప్ పట్నాయక్, కాంగ్రెస్ నుంచి జయ్ నారాయణ్ పట్నాయక్ బరిలో ఉన్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో బీజేపీ తరఫున నవీన్ జిందాల్ బరిలో ఉన్నారు. కర్నాల్ నియోజకవర్గం నుంచి హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పోటీ చేస్తున్నారు. గుడ్గావ్‌లో కాంగ్రెస్ తరఫున రాజ్ బబ్బర్.. బీజేపీ సిట్టింగ్ ఎంపీ ఇంద్రజిత్ సింగ్‌తో తలపడుతున్నారు. ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాలకు కూడా లోక్‌సభ ఆరో విడత ఎన్నికలతోపాటే పోలింగ్ జరుగుతోంది.

## జూన్ 12న పాఠశాలల

# పునఃప్రారంభం

- వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో అకడమిక్ ముగింపు
- దసరా, సంక్రాంతి సెలవుల తేదీలు ప్రకటించిన విద్యాశాఖ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు విడుదల చేశారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది 23 ఏప్రిల్ వరకు కొనసాగ నున్నాయి. తెలంగాణలోని పాఠశాలలకు సంబంధించిన 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వంవిడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. 2025 ఫిబ్రవరి 28 లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చిలో ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు, అప్పర్ ప్రైమరీకి ఉదయం 9 నుంచి 4.15 వరకు తరగతులు జరగనున్నాయి. జంటనగరాల్లో ఉదయం 8.45 నుండి సాయంత్రం 4 వరకు హై స్కూల్స్ నడవనున్నాయి. ప్రతీ రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండనున్నాయి. 45 నిమిషాల పాటు లంచ్ బ్రేక్ ఉండనుంది. ప్రతి అరు నెలలకు విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలల్లో 90 శాతం విద్యార్థుల అటెండెన్స్ నమోదు అయ్యేలా చూడాలంది విద్యాశాఖ. విద్యార్థులు పాఠశాలలకు రెగ్యులర్ గా వచ్చేలా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ శ్రద్ధ వహించాలని ఆదేశించింది.

# గుండెపోటుకు గురైన మహిళను కాపాడిన కానిస్టేబుల్




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న గడ్డమీది తనతండ్రి శంకర్ మరణ వార్త విని గుండెపోటుకు గురైన మహిళను తొందరగా స్పందించిన కానిస్టేబుల్ ఇంట్లోకి పరిగెత్తుకెళ్ళి అక్కడ ఏం జరిగిందో ఇంట్లో వాళ్ళు గమనించే లోపు అక్కడే ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఆమెకు గుండెపోటు వచ్చినట్టు సిపిఆర్ చేశారు అనంతరం సమీపంలో తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి ఆమె ప్రాణాలు కాపాడినారు సిపిఆర్ చేసి మహిళా ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాసను పలువురు నే టిజన్లుఅభినందించారు.

# న్యాయ నిర్ణేతగా ప్రభుదేవా ఎంపిక



**డెస్క్, నేటిధాత్రి :** ఈనెల 19వ తారీకు నుండి 21 వ తారీకు వరకు తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గద్వాల్ పట్టణంలో నిర్వహించిన జాతీయ న్యాయ నిర్నేత సెమినార్ కు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి పది మంది పాల్గొన్నారు. అందులో 8 మంది అర్హత సాధించారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బీ. రామారావు, మాస్టర్ జీ వెంకట స్వామి తెలిపారు. రెబ్బెన మండలంకు చెందిన ప్రభుదేవ్ న్యాయ నిర్ణేతగా అర్హత సాధించారన్నారు.

# బాచుపల్లిలో భార్యను హత్య భర్త



**డెస్క్, నేటిధాత్రి :** బాచుపల్లిలో భార్యను భర్త పాశవికంగా హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే భార్యను హత్య చేసిన భరద్వాజ్ చందానగర్లోని స్నేహితుడు ఇంటికి వెళ్లాడు. తాను భార్యను హత్య చేశానని, తన కుమారుడిని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పి భార్యను పొడిచిన కత్తితోనే పొడుచుకున్నాడు. దీంతో భయాందోళనకు గురైన శ్రీనివాస్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స చేయించి రిమాండ్ కు తరలించారు.


# ఫీజురీయంబర్స్ మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6 సంవత్సరాల నుండి 7,200 కోట్లు రూపాయలు వసూళ్లు చేయలేదు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ విడుదల చేయలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కోర్సులు పూర్తిచేసి ,ప్రవేశ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించే సమయం వస్తోంది విద్యార్థులు ఒక కళాశాల నుండి మరోక కోర్సులోకి వెళ్ళాలంటే సర్టిఫికేట్ వారి స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ రాలేదని తమ దగ్గర పెట్టుకుని వేధింపులు చేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఫీజులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. గత అనేక సంవత్సరాలు నుంచి పేద విద్యార్థులు ప్రధానంగా అణగారిన వర్గాలు విద్యార్థులు ప్రభుత్వం నుండి ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఈ ప్రభుత్వం అయినా ఫీజులు అన్ని బకాయిలు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలలు, ఫీజు రీయింబర్స్మెంట్ పై మాత్రమే ఆధారపడి నడుస్తున్న కళాశాలలో కోట్లు రూపాయలు బకాయిలు వల్లన విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారు. అధికారులు, ప్రభుత్వం కూడా ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని రాష్ట్రంలో బకాయిలు ఉన్న ఫీజులను తక్షణమే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తూ భవిష్యత్ లో ఫీజుల కోసం పోరాడుతుందని తెలిపారు.

# డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష పదవి పోటీ నుండి స్వచ్ఛందంగా తప్పకున్న పార్వతి రాజిరెడ్డి



**మంచిర్యాల, నేటిధాత్రి:** డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఎన్నికల నుండి స్వచ్ఛందంగా అధ్యక్షుని పోటీలో వైదొలుగుతున్నట్టు పార్వతి రాజిరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో పత్రికా విలేకరుల పట్ల మీడియా ప్రతినిధులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి జర్నలిస్టు ఉద్యమాలను బలోపేతం చేయాలని ఏర్పడిన డిజెఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి జరుగుతున్న ఎన్నికలలో తాను పోటీలో ఉండడం లేదని ఆయన మందమర్రిలో విడుదల చేసిన ఒక ప్రకటనలోతెలిపారు. డీజేఎఫ్ ఏర్పడింది ఒక మంచి లక్ష్యసాధన కోసమని అలాంటి నాయకత్వ విధానాలు చాలా కాలం కొనసాగాలని సదుద్దేశంతోటే తాను పోటి నుండి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. డీజేఎఫ్ మిత్రులంతా రేపు జరగబోయే ఎన్నికలలో అధ్యక్ష స్థానానికి పూర్తి న్యాయం చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరంగా డిజెఎఫ్ పోరాడుతుందని కనుక ఓడిన గెలిచిన మన సంఘ అభివృద్ధి కోసం మిత్రులందరు సహృదయంతో సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# తాడి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:** ఓదెల మండలం లోని మడక గ్రామానికి చెందిన మ్యడగోని మొగిలి గౌడ్ అనే గీత కార్మికుడు వృత్తి లో బాగంగా శనివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి క్రింద పడగా కాలు విరిగి గాయాలయ్యాయి. గమనించిన సహచర గీతకార్మికులు మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది. భాదితునికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు గట్టు మహేష్ గౌడ్ మరియు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మ్యడగోని మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# పట్టాభిరామస్వామి ఆలయంలో హనుమాన్‌కు చందనాభిషేకం



**గణపురం, నేటిధాత్రి :** గణపురం మండల కేంద్రంలో శ్రీ పట్టాభి రామస్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహానికి గణపురం హనుమాన్ మాలాధారణ స్వాములు విధియా శనివారం రోజున స్వామివారికి చందనాభిషేకం జిల్లేడు మాళ్లతో స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు శ్రీ పట్టాభిరామస్వామి ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన దుర్వాస చార్యులు స్వాములకు పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు అందించి కార్యక్రమంలో గణపురం లోని హనుమాన్ మాలాధారణ స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఓల్డ్ యూకో బ్యాంక్ క్రాసింగ్



**వనపర్తి, నేటిదాత్రి :** వనపర్తి పట్టణంలో ఓల్డ్ యూకో బ్యాంక్ క్రాసింగ్ లో బీటీ రోడ్డు వెయనందుకు గుంతలో వర్షపు నీరు మల్లుకున్నాయని 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు ఈ రోడ్డు వెంట బారి వాహనాలు ద్విచక్ర వాహనాలు వెళుతుంటాయని రాత్రిపూట ప్రమాదం జరిగే అవకాశ మున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇండ్లలోకి వెళ్లి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని వెంటనే జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యే స్పందించి రోడ్డును తనిఖీ చేసి చర్యలు తీసుకొని బీటీ రోడ్డు వేయించాలని అదేవిధంగా రోడ్డును తనిఖీ చేసే అన్ని విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు ఈ విషయమై మున్సిపల్ ఏఈ సాయి కిరణ్ వివరణ కోరగా త్వరలోనే బీటీ రోడ్డు వేయిస్తామని చెప్పారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సీపీఎం పార్టీ నాయకులు

## వర్షాలు రాకముందే ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు శుక్రవారం, శనివారం రోజున జైపూర్ మండలంలోని డీసీఎంఎస్తో పాటు వివిధ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి రాజేశ్వరి జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తానని చెప్పింది. కానీ ఎక్కడ అమలు చేయడం లేదు. దింతో రైతులు కష్టపడి పండించిన పంటలకు రక్షణ లేకుండా పోయింది. కల్లాల వద్ద ఉన్న ధాన్యం అక్కడే ఉంటుంది. ఆ ధాన్యన్ని కాపాడుకోవడానికి రైతులు రాత్రి, పగలు నిద్ర లేకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. దుంపల రంజిత్ కుమార్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ ను వెంటనే చెల్లించాలి. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం సన్నపు ధాన్యనికి మాత్రమే ఇస్తాను అనడం సరైంది కాదు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి రైతులు పండించిన అన్ని రకాల ధాన్యనికి బోనస్ చెల్లించాలి. అంతే కాకుండా జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకంలో ధాన్యంను ఎక్కువగా వేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లు నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. మరియు జిల్లా అధికారులు స్పందించి ధాన్యాన్ని తరలించే లారీలు కోనుగోల కేంద్రాల దగ్గర అందుబాటులో ఉంచాలి. రైతుల ధాన్యన్ని పూర్తిగా కొనాలి. రైతులకు అన్యాయం చేస్తే మాత్రం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు.

# అక్రమ ప్రభుత్వ గుట్ట తవ్వకాలను రెవెన్యు వారు నిలిపివేయాలి



**భద్రాచలం, నేటిధాత్రి :** ప్రజల అవసరాలకు తట్టెడు గ్రావెలుకు సైతం అనుమతి ఇవ్వని రెవెన్యు వారు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు. ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు తగ్గొడుతూ ఇసుక ర్యాంపులోకి రోడ్డు వెయ్యడం కోసం దొడ్డి దారిన గ్రావలను తరలిస్తున్న ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్లపై రెవెన్యూ వారికి ఎందుకు ఇంత ప్రేమ. అనుమతులు లెకుండా గుట్ట తవ్వకాలు జరుపుతున్న (భారీ యంత్రాలైన) %జీజదీ% ను తోలకాలు జరుపుతున్న లారీలను వెంటనే సీజ్ చెయ్యాలి. సంబంధిత అక్రమార్కులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలి లేకుంటే ఉద్యమిస్తాం %జూ×మీ% మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ దుమ్ముగూడెం మండలంలోని %బౌ% రేగుబల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ ప్రభుత్వ గుట్ట తవ్వకాలను రెవెన్యు వారు జోక్యం చేసుకొని నిలిపివేయాలని %ఎజూఅఎశ్రీ% మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆద్వర్యంలో దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం అధికారికి %=×% ఆదినారాయణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ మాట్లాడుతూ రేగుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ గుట్టని కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలైన జెసిబిలతో తవ్వకాలు జరుపుతూ లారీలతో ఇసుక ర్యాంపు లోకి రోడ్డు వేయడానికి వంద లాది ట్రిప్పులు తోలుతున్నారు ఇప్పటికే నాలుగు రోజులుగా ఇది కొనసాగుతుంది ఇది ఇట్లాగే కొనసాగితే ఆ గ్రామం ప్రజలకు భవిష్యత్ లో తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయి ఎందుకంటే గ్రామంలో ఉన్న పశువులు మేత కోసం, స్మశాన వాటిక కోసం కాల కాల క్రమేణా పెరుగుతున్న జనాభా కారణంగా ఇళ్ల స్థలాల కోసం తదితర అవసరాలకు ఈ గుట్టనే ఇక్కడి ప్రజలు వుపయోగిస్తారు కాబట్టి ప్రజల అవసరాలను, బలహీనతలను అడ్డం పెట్టుకొని ప్రజా సంపద అయిన గ్రావెల్ ను కొందరు లూటీ చేస్తున్నారని అన్నారు గ్రామస్తులు అవసరాల కోసం తట్టెడు గ్రావెల్ తీసుకుపోయిన అడ్డుపడే రెవిన్యూ అధికారులకి ఇక్కడ జరుగుతున్న లూటీ కనబడడం లేదా అని ప్రశ్నించారు గ్రావెల్ మట్టి ఇసుక ఒక్క ట్రక్కు సైతం అక్రమంగా తరలిస్తే ఆ వాహనాల పైన ఆ వ్యక్తుల పైన కేసులు పెట్టే రెవిన్యూ వారు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని అన్నారు అక్రమార్కుల పట్ల ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్ల పట్ల రెవెన్యు వారు ఎందుకింత మెతక వైఖరి వహిస్తున్నారని విమర్శించారు తక్షణమే అనుమతులు లెకుండా జరుగుతున్న గుట్ట తవ్వకాలను,గ్రావెల్ అక్రమ రవాణా అని నిలిపివేయాలని, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించకుండా ఎగ్గొడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ గుట్టని రాత్రి పగలు తేడా లేకుండా తవ్వకాలను తొలకాలు జరుపుతున్నా భారీ యంత్రాలైన జెసిబి లను లారీలను తక్షణమే సీజ్ చేయాలని సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్త్యమంలో పార్టీ దుమ్ముగూడెం మండలం కార్యదర్శి దాసరి సాయన్న పార్టీ నాయకులు బాబురావు,భాస్కర్, ప్రవీణ్ తదితులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం



**లక్షెటిపేట్ (మంచిర్యాల), నేటిధాత్రి:** మండలంలోని బలరావుపేట్, మిట్టపల్లి, ఉత్కూర్, మోదెల హన్మంతు పల్లి గ్రామాలలో రైతులకు నకిలి విత్తనాలు, విత్తనాల కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ సంచులలో విడిగా ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు ను తప్పని సరిగా తీసుకోవాలి. విత్తన పాకెట్ బిల్లు ను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తన పాకెట్ మీద తయారయిన తేది, కాలం ముగిసే తేది చూసుకోవాలి. గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు విత్తనాలు అమ్మి వారి వివరాలు తెలుపాలి అని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు షీమ్న్, శ్రీనివాస్, అనుష రైతులు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డ్ కౌన్సిలర్‌పై కాంగ్రెస్ నాయకుడు దాడి



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :** రామాయంపేట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు పై కాంగ్రెస్ నాయకుడు పోచమ్మల గణేష్ పెట్రోల్ తో దాడి చేయడాని టిఆర్ఎస్ నాయకుడు కంట రెడ్డి తిరుపతిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సారాపు యాదగిరి తీవ్రంగా ఖండించారు...... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో ఇంతవరకు ఎప్పుడు జరగని



పరిణామాలు చోటు చేసుకోవడం విచారకరమన్నారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం చంపడానికి చూడడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలకు అధికార కాంగ్రెస్ పాల్పడుతుందని పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజుపై కాంగ్రెస్ నాయకుడు పెట్రోల్ పోసి చంపడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. ఇలాంటి సంస్కృతి ఇప్పటివరకు రామాయంపేట పట్టణంలో జరగలేదన్నారు. కానీ కొందరు అధికార పార్టీ అండ చూసుకొని ఇలాంటి సంఘటనకు పాల్పడుతుదన్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుఅని అన్నారు. ఈ దాడికి కారణం పోచమ్మల గణేశా? అతని వెనుక ఎవరైనా ఉండి చేస్తున్నారా అనే విషయాన్ని పోలీసులు సమగ్రంగా పరిశీలించాలని వారిని కఠినంగా శిక్షించాలని ఇప్పుడే 307 సెక్షన్ కింద అటెంప్ట్ మర్డర్ కేస్ నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే పోలీసులు దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా హైదరాబాదులో డిఐజికి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మెదక్ వెళ్లి ఎస్పీకి దీనిపై ఫిర్యాదు చేయడమే కాకుండా సక్రమంగా కేసును పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# వడ్ల కొనుగోలులో వేగం పెంచాలి

**➢రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి ➢బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, చివరి వడ్ల గింజ వరకూ కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు కోరారు. శనివారం చెన్నూర్ నియోజకవర్గం లోని కోటపల్లి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడంలో జాప్యం జరుగుతుందని రైతుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని అన్నారు .నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ....వడ్ల కొనుగోలు కేంద్రానికి ధాన్యం రాగానే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం విక్రయించిన వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయించాలన్నారు. కేవలం సన్నాలకే రూ.500 బోనస్ ఇవ్వడం మంచిది కాదన్నారు. తరచూ వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రంలో నిల్వచేసిన ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందికి గురికాకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. రైతులకు మిల్లర్లు తక్షణమే డబ్బు చెల్లించాలని కోరారు. ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నియోజకవర్గానికి వచ్చి రైతులకు న్యాయం చేసేలా లేదని, కనీసం అధికారులు అయినా వడ్లను కొనుగోలు చేసేలా చొరవ తీసుకోవాలని, రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్యాక్స్ చైర్మన్ సాంబ గౌడ్ నాయకులు సత్యనారాయణ, విద్యాసాగర్, సంపత్ ,సందీప్ రెడ్డి ,బాపు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే అత్యవసరం



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :** ప్రతి వ్యక్తి ఆత్మరక్షణకు ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలంటే కరాటే నేర్చుకొని ఉండాలి,,,, సమాజంలో ధైర్య సాహసాలను ప్రదర్శించగలగాలి ఆరోగ్యం శక్తి ఆయుష్ష నిలకడమైన జీవితానికి కరాటే అత్యవసరం నేటి సమాజంలో ఆడపిల్లలను మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలను ఎదుర్కోవాలంటే గుండె నిబ్బరం కరాటే విద్యతో వస్తుంది ఎంతటి వారినైనా చాకచక్యంగా శక్తి మాత్రమే ఉంటుంది అతి పురాతనమైన ఆయుధం లేని కరాటే విద్యను అందరి అభ్యసించాలి అందుకే ప్రచారాన్ని ఉచితంగా చేయడమే కాకుండా దాన్ని అభ్యసించడానికి రామాయంపేట కరాటే మాస్టారు మర్కు శ్యామ్, పోచమ్మల రామకృష్ణ తెలిపారు. రామయంపేటలోనే కాకుండా బచ్చే రాజు పల్లి గ్రామంలో కూడా కరడే క్లాసులు ప్రారంభించడం జరిగినాయి అని వారు అన్నారు. అక్షర విద్యాలయం వద్ద ఉచిత కరాట శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ మర్కు శ్యామ్ కుమార్ బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ రామాయంపేట. మాస్టర్ పోచమ్మ రామకృష్ణ బ్లాక్ బెల్ట్. లు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ వారు నిర్వహించిన పోటీల్లో పాల్గొంటున్న జట్లకి నగదు ప్రోత్సాహం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ వారు నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్న జట్లకి 3000 రూపాయలు నగదు అందజేసిన జెడ్పిటిసి మంజుల లింగారెడ్డి అలాగే గ్రామ మాజీ సర్పంచ్ నీరజ ఎల్లయ్య వెయ్యి రూపాయల లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత యువకులు క్రీడా కార్యక్రమాలతో పాటు చదువులో రాణించాలని పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటన ఆరుగురు గాయపడ్డారన్న ఎస్పీ



ఛత్తీస్‌గఢ్‌లో శనివారం ఉదయం జరిగిన పేలుడులో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని, ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని బెమెతారా జిల్లా ఎస్పీ రామకృష్ణ సాహూ చెప్పారు. బెమెతారా జిల్లా బెర్లా బ్లాక్‌లోని బోర్సీ గ్రామంలోగల గన్‌పౌడర్ తయారీ పరిశ్రమలో శనివారం ఉదయం పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఘటనలో 17 మంది దుర్మరణం పాలయ్యారని, పలువురు తీవ్రంగా గాయపడ్డారని ముందుగా ప్రచారం జరిగింది. కానీ వాస్తవానికి ఎవరూ ప్రాణాలు కోల్పేదని ఎస్పీ తెలిపారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. పేలుడు ధాటికి భవనం కూలిపోయిందని, శిథిలాల కింద ఇంకా ఎవరైనా ఉన్నారా అనేది తెలుసుకునేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కాగా ఘటనపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి విచారం వ్యక్తంచేశారు.

# ఎర్త్ 2.0



హైదరాబాద్,
పెరుగుతున్న జనాభా, వనరుల విధ్వంసం, వాతావరణ కాలుష్యం వెరసి మానవ మనుగడకు అనువైన మరో గ్రహాన్ని అన్వేషించే ప్రయోగాలు ఎన్నటినుంచో జరుగుతున్నాయి. తాజాగా భూమికి 40 కాంతి సంవత్సరాల దూరంలో మానవ ఆవాసానికి అనువైన గ్రహాన్ని కనుగొన్నట్టు నాసా పరిశోధకులు ప్రకటించారు. ఈ ఎక్సో ప్లానెట్ పేరును గ్లీస్ 12బీగా వెల్లడించారు.



# ప్రతి ఓటు విలువైనది ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికల్లో ఇవాళ ఆరో విడుత పోలింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ సందేశం ఇచ్చారు. ప్రతి ఓటు విలువైనదని, మీ ఓటును కూడా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. భారీ సంఖ్యలో ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్నికల సరళిలో ప్రజలు చైతన్యవంతంగా పాల్గొంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని మోదీ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన మెసేజ్ చేశారు. ఆరో దశ ఎన్నికల్లో ఓటు వేస్తున్న వారు భారీ సంఖ్యలో పోలింగ్ స్టేషన్లకు తరలిరావాలన్నారు. ప్రతి ఓటు లెక్కలోకి వస్తుందని, మీ ఓటును కూడా విలువైందన్నారు. మహిళా ఓటర్లు, యువత భారీ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొవాలని ఆయన కోరారు. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో ఇవాళ పోలింగ్ జరుగుతోంది. ఢిల్లీలోని ఏడు సీట్లకు కూడా ఇవాళే ఓటింగ్ జరుగుతోంది.

# భారత వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న నాసా



**వాషింగ్టన్, నేటిధాత్రి:**
భారతీయ వ్యోమగాముల కు అమెరికాకు చెందిన నాసా శిక్షణ ఇవ్వనున్నది. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వ్యోమగాములను పంపే ఉద్దేశంతో ఆ శిక్షణ ఉండనున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెటి తెలిపారు. అమెరికా, ఇండియా మధ్య కమర్షియల్ స్పేస్ కాన్ఫరెన్స్ అన్న అంశంపై బెంగుళూరులో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా, భారత్ బిజినెస్ కౌన్సిల్ ఈ సమావేశాన్ని నిర్వహించింది. ఈ ఏడాది లేదా ఆ తర్వాత అయినా భారతీయ వ్యోమగాములకు నాసా అడ్వాన్స్‌డ్ శిక్షణ ఉంటుందని గార్సెటి తెలిపారు. త్వరలోనే సతీష్ ధావన్ సెంటర్ నుంచి నిసార్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు. సహజవనరులు, పర్యావరణం, భూ ఉపరితలం, సహజ విపత్తులు, సముద్ర మట్టాలు, క్రయోస్పియర్‌ను పర్యవేక్షించే ఉద్దేశంతో నిసార్‌ను ప్రయోగించనున్నారు. నాసా, ఇస్రో సంయుక్తంగా నిసార్ శాటిలైట్‌ను పరీక్షించనున్నారు.


# 100 మందికిపైగా సజీవ సమాధి



**డేస్క్, నేటిధాత్రి:**
నైరుతి పసిఫిక్‌లోని ద్వీప దేశమైన పపువా న్యూ గినియాలో తీవ్ర ప్రకృతి విపత్తు సంభవించింది. ఓ గ్రామంలో కొండచరియలు విరిగి పడటంతో వంద మందికిపైగా మృతి చెందగా, వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజధాని పోర్ట్‌మోర్స్‌బీకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎంగా ప్రావిన్స్‌లోని కవోకలామ్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో కొండచరియలు కింద పడి చాలామంది మరణించారని, మృతుల సంఖ్య వందకంటే ఎక్కువే ఉంటుందని అధికారులు తెలిపారు.

# సైలెంట్‌గా నక్షత్రాలు అదృశ్యం


హైదరాబాద్, గత కొన్నేండ్లుగా రోదసిలో వందలాది పెద్ద నక్షత్రాలు హఠాత్తుగా కనిపించకుండా పోవడాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనిపై పరిశోధనలు చేయగా.. అవి అంతర్ధానమైనట్టు గమనించారు. సాధారణంగా ఓ పెద్ద నక్షత్రం సూపర్‌నోవా స్థితికి చేరుకోగానే భారీ పేలుడు సంభవిస్తుంది. అయితే, ఈ నక్షత్రాల విషయంలో అది జరుగలేదు. సైలెంట్‌గా నక్షత్రాలు అదృశ్యమయ్యాయని జర్మనీ పరిశోధకులు వెల్లడించారు.



# 15 ఏండ్ల బాలునికి సెయింట్‌హుడ్

**లండన్, నేటిధాత్రి:**
బ్రిటన్‌లో జన్మించిన కార్లో ఆక్యుటిస్ (15) కేథలిక్ చర్చ్ సెయింట్ కాబోతున్నాడు. 2006లో లుకేమియా వ్యాధితో ఆక్యుటిస్ మరణించాడు. అతి చిన్న వయసు నుంచే అతడు కంప్యూటర్ వాడకంలో పట్టు సంపాదించాడు. 'గాడ్స్ ఇన్‌ఫ్లుయెన్సర్'గా అందరికీ సుపరిచితుడయ్యాడు. 1990వ దశకంలో జన్మించినవారికి సెయింట్‌హుడ్ రావడం ఇదే మొదటిసారి. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఏడేళ్ల బాలుడు ఆక్యుటిస్ వాడిన టీ-షర్టుల్లో ఒకదానిని ముట్టుకోవడంతో, అకస్మాత్తుగా ఆ వ్యాధి నుంచి విముక్తి పొందినట్లు వార్తలు వచ్చాయి.








# టైసన్ నాయుడు పోరాటాలు

బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'టైసన్ నాయుడు'. సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని 14రీల్స్ సంస్థ నిర్మిస్తున్నది. శుక్రవారం నుంచి రాజస్థాన్‌లో కీలక షెడ్యూల్ మొదలైంది. స్టన్ శివ నేతృత్వంలో రాజస్థాన్ కోటలో భారీ పోరాట ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. పది రాత్రుల పాటు తెరకెక్కించే ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన గత చిత్రాలకు భిన్నంగా పూర్తి మాస్ అవతారంలో కనిపిస్తారని, యాక్షన్‌తో పాటు ఎమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరిని ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: ముఖేష్ జ్ఞానేష్, అనిత్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపీ ఆచంట, రచన-దర్శకత్వం: సాగర్ కె చంద్ర.



# కేన్స్‌లో సంప్రదాయ చీరకట్టులో మెస్మరైజ్ చేసిన ప్రీతి జింటా


ఫ్రాన్స్‌లో జరుగుతున్న అతిపెద్ద ఫ్యాషన్ ఈవెంట్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బాలీవుడ్ తారలు సందడి చేస్తున్నారు. మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్, శోభిత ధూళిపాళ, ఊర్వశి రౌతెలా, కియారా అద్వానీ, అదితి రావ్ హైదరీ ఇలా ఒక్కక్కరిగా రెడ్ కార్పెట్ ఈవెంట్‌లో తళుక్కున మెరిసి అందరినీ ఆకర్షించారు. ఇప్పుడు ప్రీతి జింటా కేన్స్‌లో మెరిసింది. సంప్రదాయ చీరకట్టులో రెడ్ కార్పెట్‌పై హొయలు పోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక అంతకు ముందు ప్రీతి జింటా ఫ్రెంచ్ రివేరా లో ఫొటోషూట్‌లో పాల్గొంది. ఈ సందర్భంగా వైట్ డ్రెస్‌లో తన గ్లామ్‌తో మెస్మరైజ్ చేసింది. ఈ ఫొటో షూట్‌కు సంబంధించిన చిత్రాలను నటి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. ఇక కేన్స్‌లో ప్రీతి జింటా ఫొటోలు ప్రస్తుతం నెట్టింట ట్రెండింగ్‌లో ఉన్నాయి. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వరల్డ్‌వైడ్‌గా సినీ తారలంతా ఈ ఫెస్టివల్‌లో సందడి చేస్తుంటారు. డిజైనర్ దుస్తుల్లో ఈవెంట్‌కే కొత్త అందాన్ని తీసుకొస్తుంటారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా కొనసాగుతోంది. మే 14వ తేదీన ప్రారంభమైన ఈ ఈవెంట్ 25వ తేదీ వరకూ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన సినీ ప్రముఖులు, డిజైనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తున్నారు.

# మెగా అవకాశం

'అమిగోస్' 'నా సామిరంగ' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది కన్నడ భామ ఆషికా రంగనాథ్. తాజాగా ఈ అమ్మడు బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో రూపొందిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో నటించనుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మూడో సినిమాలోనే మెగాస్టార్‌తో కలిసి తెరను పంచుకోవడం అదృష్టమని ఆమె అభిమానులు భావిస్తున్నారు. 'విశ్వంభర' చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమాలో ఐదుగురు నాయికలకు చోటుందని వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పంచభూతాల నేపథ్యంలో ఆధ్యాత్మిక, ఫాంటసీ అంశాల కలబోతగా విజువల్ ఫీస్ట్‌లా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాణ సంస్థ: యు.వి. క్రియేషన్స్, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, రచన-దర్శకత్వం: వశిష్ట.



# విజువల్ వండర్ కల్కి



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898'లో అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. 'కల్కి 2898' చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ చిత్రంలోని 'బుజ్జి' అనే వాహనాన్ని ఇటీవల పరిచయం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 'కల్కి 2898' చిత్రంపై అమితాబ్ బచ్చన్ ప్రశంసలు కురిపించారు. దర్శకుడు నాగ్‌అశ్విన్ సృజనాత్మకత, అద్భుత ఆలోచనాశక్తి తనను ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పారు. 'ఈ సినిమా షూటింగ్ చేస్తున్న సమయంలోనే భారీ విజయం తథ్యమనే భావన కలిగింది. ముఖ్యంగా కొన్ని సీన్స్ అద్భుతంగా అనిపించాయి. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ఇక బుజ్జి పాత్ర సినిమాలో మరో అద్భుతం' అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. 'కల్కి' షూటింగ్‌లో పాల్గొన్న నాటి నుంచి సినిమాపై అమితాబ్‌బచ్చన్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కమల్‌హాసన్, దీపికా పదుకోన్, దుల్కర్ సల్మాన్, దిశాపటానీ ఈ సినిమాలో కీలక పాత్రలను పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# రొమాంటిక్ హారర్ 'లవ్‌మీ' ఆడియన్స్‌ని ఆకట్టుకుందా?

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు సోంత బ్యానర్ దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటించిన చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. రొమాంటిక్ హారర్ వచ్చిన ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించగా.. హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలంగాణలో గత వారం నుంచి థియేటర్‌లు బంద్ ఉన్న విషయం తెలిసిందే. తాజాగా లవ్ మీ సినిమాతో మళ్లీ తెరచుకున్నాయి. ఇక ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అర్జున్(ఆశిష్), ప్రతాప్(రవికృష్ణ) కలిసి ఓ యూట్యూబ్ ఛానల్‌ను నడుపుతుంటారు. దెయ్యాలు, ఆత్మలు, స్మశానాలు ఇలాంటి ఘోస్ట్ కాన్సెప్ట్‌లపై వీడియోలు చేస్తుంటారు. ఇక ప్రతాప్ గర్ల్ ఫ్రెండ్ ప్రియా(వైష్ణవి చైతన్య) కూడా వీళ్ళతో కలిసి పనిచేస్తుంది.. అయితే ఒక ఊరిలో దెయ్యం ఉందని దానికి చూడడానికి వెళ్లిన వాళ్ళందరిని చంపేస్తుందని అర్జున్ చెవిన పడుతుంది. దీంతో ఆ దెయ్యం సంగతి ఎంటో చూద్దామని అర్జున్ ఆ ప్రదేశానికి వెళతాడు. అయితే ఆ దెయ్యంను చూసిన అర్జున్ ఆమెతో ప్రేమలో పడతాడు. ఇక అక్కడున్న అమ్మాయి దెయ్యంగా ఎలా మారింది. అసలు మధ్యలో దివ్యవతి ఎవరు? ఆ ముగ్గురు అమ్మాయిలు ఎవరు? ఎలా చనిపోయారు? అర్జున్ దయ్యాన్ని ఎందుకు ప్రేమించాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. విశ్లేషణ : ఇటీవల కాలంలో యువతకి నచ్చే రొమాంటిక్ హారర్ సినిమాలు చాలా తక్కువగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత వచ్చిన మంచి రొమాంటిక్ హారర్ సినిమా 'లవ్‌మీ' అని చెప్పవచ్చు. ఫస్ట్ హాఫ్ అంతా అర్జున్ గురించి, అర్జున్ దివ్యవతి గురించి వెతుకుతూ వెళ్లడం, అక్కడ దయ్యంతో సీన్స్ తో ఇంటర్వెల్ సాగుతుంది. ఇక సెకండ్ ఆఫ్‌లో ముగ్గురు అమ్మాయిల గురించి, దివ్యవతి గురించి అర్జున్ చేసే రీసెర్చ్ ఉంటుంది. అయితే ప్రీ క్లైమాక్స్‌లో కథ కొంచెం కన్ఫ్యూజింగ్ గా ఉంటుంది. నటీనటులు: రౌడీ బాయ్స్ సినిమాతో కాలేజీ కుర్రాడిగా అలరించిన ఆశిష్ ఇప్పుడు లవ్ మీ అంటూ హా(ర్రర్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. బేబీతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న వైష్ణవి చైతన్య ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ఆశిష్ అర్జున్ పాత్రలో జీవించగా.. వైష్ణవి చైతన్య తన నటనతో అలరించింది. ఇక సిమ్రాన్ చౌదరి, రవికృష్ణ తదితరులు వారి వారి పాత్రల్లో మెప్పించారు. సాంకేతికంగా : ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ విజువల్స్ హైలైట్ అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ సినిమాకు %ూజ% శ్రీరామ్ కెమెరామెన్. %ూజ% శ్రీరామ్ అంటే ఆ సినిమాలో విజువల్స్ ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక కథకు తగ్గట్టుగానే అద్భుతమైన విజువల్స్ అందించారు %ూజ% శ్రీరామ్. మూవీలో సంగీతం కూడా బాగుంది. ముఖ్యంగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే అదిరిపోయింది అని చెప్పాలి. ఆస్కార్ అవార్డు విన్నర్ కీరవాణి ఈ సినిమాకు సంగీతం సమకుర్చాడు. ఆర్ట్ డైరెక్టర్ లొకేషన్స్ ని అద్భుతంగా డిజైన్ చేసాడు. ముఖ్యంగా దెయ్యం గృహాన్ని ఆర్ట్ డిపార్ట్మెంట్ చక్కదిద్దిన తీరు, అభినందనీయం. దర్శకుడిగా అరుణ్ మొదటి సినిమాతో సక్సెస్ అయ్యాడు అని చెప్పవచ్చు.



FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News 25-05-2024 నేటిధాత్రి






# అల్లుకున్న బంధానికి చిరు బీటలు!

## చిరు అలజడి...అల్లు తిరగబడి!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## రామ్ చరణ్ వదిలేసిన సినిమాతో అల్లు అర్జున్ హీరో అయ్యారా!

### ▸▸పైన పటారం..లోన లొటారం!! ▸▸రచ్చకెక్కి కక్కేసుకుంటున్నారు...

### ▸▸స్నేహితుడికి ప్రచారం చేయడం అల్లు అర్జున్ తప్పా! ▸▸స్నేహితులకు హాండ్ ఇవ్వడం చిరుకు అలవాటేనా?

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మెగాస్టార్‌గా చిరంజీవి ఎదగడానికి స్వయంకృషి కారణమా? లేక అల్లు రామలింగయ్య కారణమా? ఇది సినీ లోకంలో గత ముప్పై దశాబ్దాలుగా వినిపిస్తున్న మాట. ఇప్పటికీ సాగుతున్న చర్చ. ఇదిలా వుంటే చిరంజీవి వల్ల అల్లు అర్జున్ హీరో అయ్యాడా? లేక అల్లు అరవింద్ వల్ల ఎదిగాడా? కాని తాజాగా నాగబాబు చేసిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు వింటే చిరంజీవి వల్లనే అల్లు అర్జున్‌కు క్రేజ్ ఏర్పడిందంటూ ఓ యూట్యూబ్ చానల్‌లో నాగబాబు చెప్పడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో చర్చకు దారి తీసింది. నిజంగా అల్లు అర్జున్‌కు టాలెంట్ లేకుండానే ఎదిగాడా? రామ్ చరణ్ చేయాల్సిన సినిమా ఛాన్సు అల్లు అర్జున్‌కు ఇవ్వడం వల్లనే ఆయన హీరోగా నిలదొక్కుకున్నాడా? ఆర్యా అనే సినిమా రామ్ చరణ్ చేయాల్సిన సినిమాను అల్లు అర్జున్‌కు త్యాగం చేశారా? నాగబాబు వ్యాఖ్యలు అల్లు కుటుంబంలో తాజాగా మరింత చిచ్చును రేపుతున్నాయని సినీ వర్గాలలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ మధ్య అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసిపినుంచి పోటీ చేశాడు. ఆయనకు గతంలోనే అల్లు అర్జున్ మాటిచ్చాడు. తాన ప్రచారం చేస్తానని చెప్పాడు. ఇప్పుడు ఆచరించాడు. ఆ వైసిపి. అభ్యర్ధికి మద్దతుగా ప్రచారం సాగించాడు. ఇది అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోంది. కాని ఇదే విషయంలో నాగబాబు అక్కసు పీక్ స్థాయికి వెళ్లింది. మనవాడు, పరాయి వాడంటూ ఓ విషయాన్ని ఎక్స్‌లో పోస్టు చేశాడు. అది పెద్ద రచ్చకు దారి తీసింది. అయినా అల్లు అర్జున్ కేవలం ఒక్క అభ్యర్ధికి మాత్రమే ప్రచారం చేశాడు. అయినా ప్రజాస్వామ్యంలో మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సూచిస్తాం. ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎంచుకుంటే అభివృద్ధి జరుగుతుందని ఆలోచిస్తాం. అదే ఇక్కడ అల్లు అర్జున్ చేశాడు. అల్లు అర్జున్ గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా, ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు చిరంజీవికి మద్దతుగా ప్రచారం చేసిన సందర్భం వుంది. అల్లు అర్జున్ ఈసారి కూడా జనసేనకు పూర్తి మద్దుతు పలికారు. కాని ఆయన ప్రచారానికి వెళ్లలేదు. అందుకు కారణాలు ఏవైనా వుండొచ్చు. అది ప్రజలకు అవసరం లేదు. అల్లు అర్జున్ జనసేనకు అనుకూలంగా ప్రచారం చేయలేదు. అది ఇప్పుడు పాత పెంకాలసులన్నీ తవ్వుకునేందుకు దారి తీసింది. అసలు చిరంజీవి లేకుంటే అల్లు అర్జున్ నటుడయ్యేవాడు కాదన్నట్లు నాగబాబు చెప్పడం అన్నది పెద్ద వివాదంగా మారింది. అల్లు, చిరు కుటుంబాల మధ్య దూరం పెరిగిందనేదానికి ఆస్కారం ఏర్పడింది. ఇలా వివాదాలు సృష్టించుకునేది చిరు కుటుంబమే..మళ్లీ మా మధ్య విభేదాలు మీడియా సృష్టే అంటూ తోసేయడం వారికి పరిపాటే..ఎందుకంటే వివాదాలకు ఎప్పుడూ నాగబాబు కేఆర్‌ఆఫ్ అడ్రస్‌గా నిలుస్తుంటాడు.

అసలు చిరంజీవిపైకి ఎంతో మృధు స్వభావి అన్నంతగా ప్రచారం చేసుకోవడం ఆయనను మించిన వారు లేరు. ఎందుకంటే ఆయనతో విబేధాలున్నంత మంది సినీ ప్రముఖులు మరెవ్వరికీ లేదు. కాలం కలిసిరావడం వల్ల వారి ఆటలు సాగుతున్నాయి. చిరంజీవి ఒక్కడే కాదు, నాగబాబు, పవన్ వివాదాలు కేరాఫ్ అనే చెప్పాలి. ఎందుకంటే వారిని ఆదుకున్నవారితో గాని, వారితో తోడుగా నిలిచి వారిని కూడా లెక్క చేయని తనం చిరంజీవి కుటుంబానికే చెల్లిందనేది సినీ వర్గాలు చెప్పే మాట. అసలు చిరంజీవికి అవకాశం వచ్చిందే కమెడియన్ సుదాకర్‌తో...కాని ఆయనకు చిరంజీవి పెద్దగా సహకరించిందిలేదు. సుధాకర్ లాంటి నటుడికి పోటీగా బ్రహ్మానందంను తెచ్చి, సుదాకర్‌కు అవకాశాలు లేకుండా చేసిందే చిరంజీవి అన్న అపవాదు వుండనే వుంది. ఇక చిరంజీవి కన్నా ముందు హీరోలైనా నారాయణ రావు లాంటి వారు ఎక్కడున్నారో అర్ధం చేసుకోవచ్చు. రామ్ చరణ్ సినిమా వదిలేస్తే అల్లు అర్జున్ చేసి స్టార్ అయ్యాడంటే ఒకనాడు సూపర్ స్టార్ కృష్ణ చేయాల్సిన సినిమాను చిరంజీవి చేసి స్టార్ అయ్యాడన్న సంగతి తెలియంది కాదు. పట్టుదలతో, స్వయం కృషితో చిరంజీవి సినిమాలు చేసి స్టార్ అయ్యాడని అందరూ అంటుంటారు. కాని ఆయన స్టార్ డైరెక్టర్లతో ఎక్కువ సినిమాలు చేయడం వల్లనే ఆయనకు స్టార్ డమ్ వచ్చిందన్న సంగతిని ఎక్కడా చెప్పరు. ఓ ఏడాది క్రితం మీ కేరిర్‌కు బాగా దోహదపడిన డైరెక్టర్ల పేర్లు చెప్పమంటే చిరంజీవికి తొలి హిట్ ఇచ్చిన కోడి రామకృష్ణ పేరు చెప్పలేదు. చిరంజీవితో సుమారు 23 సినిమాలు చెసి, పెద్ద పెద్ద హిట్‌లు ఇచ్చిన కోదండరామి రెడ్డి పేరు చెప్పలేదు. ఈ విషయాన్ని సాక్ష్యాత్తు దర్శకుడు కోదండరామి రెడ్డే స్వయంగా చిరంజీవిని తప్పు పట్టారు. చిరంజీవి తన పేరు చెప్పకపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని కూడా అన్నారంటే చిరంజీవి వ్యక్తిత్వం ఎలాంటిదో అరం చేసుకోవచ్చు. ఇక చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లు చెప్పే మాటల్లో వుండే అబద్దాలు మామూలుగా వుండవు. 1990లో రౌడీ అల్లుడు సినిమా షూటింగ్ సమయంలో జర్నలిస్టులు చిరంజీవిని పేపర్ చిదివే అలవాటు వుందా? అని ప్రశ్నిస్తే అసలు నేను పేపర్ చూడను అంటూ సమాధానం చెప్పారు. వరసుగా కొన్ని సినిమాలు హిట్ కావడంతో చిరంజీవికి రాజకీయాల మీద ఆశ మల్లింది. అప్పుడు నిత్యం నేను అన్ని పేపర్లు చదువుతానంటూ మరోసారి చెప్పారు. ఇవి ఎలా వుంటాయంటే పవన్ కల్యాణ్ నాకు చదువు కోవాలని వుండేది కాదంటాడు. తెలుగు మీడియం స్కూల్‌లోనే చదివానంటూ చెబుతుంటాడు. మా నాన్నకు దేవుడంటే నమ్మకం లేకుండేది అని పవన్ అంటాడు. మా నాన్నకు ఎంతో భక్తి వుండేది చిరంజీవి అంటాడు. తాను ఇంటర్‌లో బైపిసి చదివానని ఓసారి, మ్యాథ్స్ చదివానని ఓసాని, అసలు ఇంటర్ వరకు వెళ్లనే వెళ్లలేదని పలు సార్లు పవన్ చెప్పాడు. అంతే కాదు గుంటూర్‌కు వెళ్తే ఇక్కడే చదువుకున్నానంటాడు. పిడుగురాళ్లకు వెళ్తే ఇక్కడే ఆడుకున్నానంటాడు. నెల్లూరుకువెళ్లి ఇక్కడే ఈ గల్లీలో ఆడుకున్నానంటాడు. ఇలా జిల్లాకు వెళ్తే ఆ జిల్లాలో నా బాల్యం సాగిందంటాడు. అసలు వారు ఏం చెబుతున్నారో కూడా మర్చిపోయి చెబుతుంటారు.

జనం వెర్రి గొర్రెలనుకుంటారు. ప్రజారాజ్యం పార్టీ పెట్టిన తర్వాత ఇక నా జీవితం ప్రజాసేవకే అంకితం అంటూ ప్రకటించాడు. ఇక జీవితంలో సినిమాలు చేయనంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పాడు. ఇక పవన్ కల్యాన్ అసలు తాను సినిమాల్లోకి రావాలనే వుండేది కాదంటాడు. ఎవరు రమ్మన్నారు? ఎవరిని ఉద్దరించాడానికి వచ్చాడు? ప్రజలు అయ్యా పవన్ కల్యాన్, నిన్ను పవర్ స్టార్‌ను చేస్తాం రా..రామ్మని పిలిచారా? అసలు వాళ్లు ఏం మాట్లాడతారో..ఎవరికోసం మాట్లాడతారో వాళ్లకే అర్థమౌతుందో లేదో తెలియదు. సినిమాల విషయంలోనూ అందరితోనూ విభేదాలే.. మోహన్‌బాబుతో సినీ కేరిర్ అంతా వైరమే... డెబ్బై ఏళ్ల సినిమాలో తనకు తానే స్వయం ప్రకటిత లెజెండ్‌గా చిరంజీవి చేసిన హంగామా అంతా ఇంతా కాదు. మోహన్‌బాబు పరువు తీయడానికి చేసిన ప్రయత్నం తెలియంది కాదు. ఠాగూర్ సినిమా విషయంలో హీరో రాజశేఖర్ కెరీర్‌ను ఎలా ఇబ్బందులకు గురిచేశారో అందరం చూశాం..ప్రజారాజ్యానికి సపోర్టుగా కాకుండా వ్యతిరేకంగా మాట్లాడాడిన రాజశేఖర్‌పై చిరంజీవి, పవన్ అభిమానులు దాడి చేసిన సందర్భం వుంది. అంతే కాదు 1980 దశకం హీరోలు, హీరోయిన్లు ఏటా చిరంజీవి ఇంట్లో సమావేశమై, బాలకృష్ణను పిలువకపోవడం వంటి చిల్లర పనులు చేసేదే చిరంజీవి అన్న అపవాదు వుండనే వుంది. రిక్షావోడు తర్వాత ఆయనతో సినిమా తీసేందుకు నిర్మాతలు కూడా ముందుకు రాని సమయంలో, మోహన్‌బాబు చేయాల్సిన సినిమా హిట్లర్‌ను చిరంజీవి చేసి మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. ఇలా ఇతరులు చేయాల్సిన అనేక సినిమాలు ఆయన చేసి హిట్‌లు అందుకున్నాడు. చిరంజీవికి ఎన్నొ హిట్‌లు ఇచ్చిన దేవీ వర ప్రసాద్, మగరాజు తీసి సర్వం కోల్పోయి వీధిన పడితే, కనీసం ఆదుకునే ప్రయత్నం చేయలేదన్న విమర్శలు కూడా చిరంజీవి మీద వున్నాయి. ఇక బ్లడ్ బ్యాంకు మీద ఆ మధ్య వచ్చిన ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. వివాదాలకే అడ్రస్సె చిరంజీవి...తన ముందు ఎవరూ ఎదగకుండా అడ్డుకున్న వ్యక్తే చిరంజీవి అని సినీ వర్గాల్లో చర్చించుకోని కుటుంబం అంటూ వుండదు. ఇప్పుడు ఆ కుటుంబంలో అల్లు అర్జున్ కుటుంబం చేరింది. ఈ వివాదం ఎంత దూరం పోతుందో చూడాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999